RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
www.ashishmediaservices.blogspot.com
Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక :76 || హైదరాబాద్ || ఆదివారం, ఏప్రిల్ 14, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

## ఓడిపోతామన్న భయంతోనే
# బీజేపీ కుట్ర

- లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్ అరెస్ట్ అక్రమం
- ఓ జాతీయ మీడియా సంస్థకు రేవంత్ రెడ్డి ఇంటర్వ్యూ
- ఎన్నికల్లో ఓటమి భయంతోనే బీజేపీ కేజ్రీవాల్ ను అరెస్ట్ చేయించిందని వ్యాఖ్యలు
- ఈ కేసులో ఏం జరుగుతోందో దేశమంతా చూస్తోందని వెల్లడి
- ఎన్నికల వేళ ఇద్దరు సీఎంలను అరెస్ట్ చేయడం దేనికి సంకేతమన్న రేవంత్



హైదరాబాద్

ఓ జాతీయ మీడియా సంస్థకు వచ్చిన ఇంటర్వ్యూలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కాం కేసులో అరవింద్ కేజ్రీవాల్ ను అరెస్ట్ చేయడం అక్రమం అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే బీజేపీ కేజ్రీవాల్ అరెస్ట్ కు పూనుకుందని ఆరోపించారు. "ఈ కేసులో ఏం జరుగుతోందో యావత్ భారతదేశం గమనిస్తోంది. గత రెండేళ్లుగా ఈ కేసు నడుస్తోంది. సరిగ్గా ఎన్నికలు వచ్చేసరికి కేజ్రీవాల్ ను అరెస్ట్ చేశారు. మరో రెండు నెలల తర్వాత కేజ్రీవాల్ ను అరెస్ట్ చేస్తే ఏమైనా తేడా కనిపిస్తుందా? దేశంలో ఎన్నికల వేడి మొదలైందో, లేదో... వెంటనే ఇద్దరు సిట్టింగ్ ముఖ్యమంత్రులు హేమంత్ సొరెన్, కేజ్రీవాల్ లను అరెస్ట్ చేశారు. ఈ కేసు (లిక్కర్) చూస్తే ఓ టీవీ సీరియల్ లా సాగదీస్తున్నారు. అక్రమ నిర్బంధం మంచిది కాదు. ఈడీ వద్ద ఆధారాలు ఉంటే ఆ దర్యాప్తు సంస్థ రెండేళ్లుగా ఎందుకు మౌనంగా ఉంది? ఒకవేళ వాళ్ల వద్ద ఆధారాలేవీ లేకపోతే, సరిగ్గా ఎన్నికల సమయంలోనే ఎందుకు అరెస్ట్ చేశారు? ఈ ప్రశ్నలకు మోదీ గారు సమాధానం చెప్పాలి. మోదీ గారు తన ప్రభుత్వాన్ని నిలబెట్టుకునే క్రమంలో వ్యవహరిస్తున్న తీరు దేశానికి మంచిది కాదు. అవినీతికి పాల్పడిన వారిని

## బక్రీద్‌కు 'తోఫా'!

- రంజాన్ పర్వదినం సందర్భంగా పంపిణీ చేయాల్సిన తోఫాను బక్రీద్ సమయంలో ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచన
- రంజాన్ నేపథ్యంలో ముస్లింలకు ఇచ్చే గిఫ్ట్‌ప్యాక్ (వస్త్రాలు)ల కోసం 4.50 లక్షల కిట్లు ప్రభుత్వం సిద్ధం
- ఈ తోఫా పంపిణీకి అనుమతి ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ఎన్నికల సంఘానికి గత నెలలోనే లేఖ
- ఎన్నికల కోడ్ నేపథ్యంలో అనుమతిని నిరాకరణ



హైదరాబాద్

రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలకు పంపిణీ చేయాల్సిన తోఫాను బక్రీద్ సమయంలో ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. రంజాన్ నేపథ్యంలో ముస్లింలకు ఇచ్చే గిఫ్ట్‌ప్యాక్ (వస్త్రాలు)ల కోసం 4.50 లక్షల కిట్లు ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ తోఫా పంపిణీకి అనుమతి ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ఎన్నికల సంఘానికి గత నెలలోనే లేఖ రాసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనతో కూడిన లేఖ గతనెల 23న తెలంగాణ ఎన్నికల కమిషన్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘానికి .

## బీఆర్ఎస్‌కు ఓటేస్తే.. మూసీ నదిలో వేసినట్టే...

- రోడ్డు షోలో కేంద్ర మంతి కిషన్‌రెడ్డి
- కేంద్రమంత్రి, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి
- మూడోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది
- దేశ ప్రజల కోసం అహర్నిషలు కష్టపడుతున్న మహోన్నతమైన వ్యక్తి నరేంద్రమోదీ
- ఓట్లు చీలకుండా మనమంతా ఐక్యంగా ఉండి బీజేపీని గెలిపించుకోవాలి



హైదరాబాద్:

బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, అది మూసీ నదిలో వేసినట్టేనని కేంద్రమంత్రి, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం గుడిమల్కాపూర్ నుంచి మెహిదీపట్నం, పద్మనాభనగర్‌లో బైక్‌ర్యాలీ రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మూడోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశ ప్రజల కోసం అహర్నిషలు కష్టపడుతున్న మహోన్నతమైన వ్యక్తి నరేంద్రమోదీ అని ఆయన కొనియాడారు.

## గుట్ట గుట్టలుగా ప్లాస్టిక్ వ్యర్థాలు

- ఈ పాపంలో మనం కూడా!
- పేరుకు పోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలపై కీలక సర్వే
- ఏటా టన్నుల కొద్దీ వ్యర్థాలు పోగవుతున్నాయి
- ప్రపంచంలో ఈ ఏడాది ఉత్పత్తి అయిన 22 కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలలో దాదాపు 7 కోట్ల టన్నులను ప్రపంచ దేశాలు శుద్ధి చేయకుండా వదిలివేశాయి
- భూగోళానికి మరింత ప్రమాదకరంగా తయారైన ప్లాస్టిక్ వ్యర్థాలపై చర్యలు చేపట్టాలి

## బీఆర్ఎస్ పుట్టిందే
# తెలంగాణ కోసం

- దర్యాప్తు సంస్థలను పంపించి మోదీ ప్రభుత్వం బెదిరిస్తోంది..
- ఇదేనా రాజకీయం?: చేవెళ్ల సభలో కేసీఆర్
- ప్రలోభాలతోనే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- తెలంగాణకు ఏమీ ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటు వేయాలన్న కేసీఆర్
- కాంగ్రెస్ ప్రలోభాల వల్ల అధికారంలోకి వచ్చిందని విమర్శ
- కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపు



చేవెళ్ల

సీఎం పదవి నుంచి తాను పక్కకు జరగగానే ఇంత ఘోరమా అని బీఆర్ఎస్ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. 6 గ్యారెంటీలు ఇవ్వకున్నా లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తమకే ఓటేశారని కాంగ్రెస్ అనుకుంటుందని ప్రజలను హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కొరడా ఝళిపించాలని కేసీఆర్ పిలుపుచ్చారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం అని గుర్తు చేశారు. చేవెళ్లలో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.



## తప్పుల్ని కప్పిపుచ్చుకోవడానికే..

- సీఎం విజయన్‌పై కాంగ్రెస్ ఆగ్రహం
- లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి లబ్ధి చేకూరేలా కాంగ్రెస్‌ను, రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారు
- తమ పాలనా వైఫల్యాలు, నిర్వహణ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు తమ పార్టీపై దాడికి విమర్శలు చేస్తున్నారు



## 10ఏళ్లగా ప్రధాని మోదీ ఏం చేశారు?

- తమిళనాడులో ఇండియా కూటమి తిరుగులేని విజయాన్ని నమోదు చేస్తుందని నమ్ముతున్నాను
- కేరళలో రెండు ఫ్రంట్‌లు (యూడీఎఫ్-ఎల్‌డీఎఫ్) 20 సీట్లలో విజయం సాధిస్తాయి.
- కాంగ్రెస్ మెరుగైన పనితీరును కనబరుస్తుంది
- హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఢిల్లీలలో ఇండియా కూటమికి ఎక్కువ విజయావకాశాలు ఉన్నాయి
- కచ్చతీవుపై చిదంబరం కీలక వ్యాఖ్యలు

## కాయ్ రాజా కాయ్..

- ఆన్ లైన్‌లో జోరుగా బెట్టింగ్..
- బెట్టింగ్ ఊబిలో కూరుకుపోయి బయటకు రాలేక ఉక్కిరిబిక్కిరి
- దోచుకున్నోడికి దోచుకున్నంత అని అమాయకులకు వల
- వలలోచిక్కుకుని, డబ్బులు పోగొట్టుకుని జేబులు గుల్ల చేసుకుంటున్న సామాన్యులు
- రెచ్చిపోతున్నా బెట్టింగ్ బంగార్రాజులు



హైదరాబాద్

ఇది ఐపీఎల్ సీజన్. రోజుకో మ్యాచ్, వీకెండ్ లలో రోజుకు రెండు మ్యాచ్ లు, వీటితో పాటు అంతర్జాతీయ సిరీస్ లు, చిన్న చిన్న మ్యాచ్ లు, వార్మప్ మ్యాచ్ లు అదనం. ఈ సమయంలోనే బెట్టింగ్ బంగార్రాజులు రెచ్చిపోతున్నారు. దోచుకున్నోడికి దోచుకున్నంత అని అమాయకులకు వల విసురుతున్నారు. వీరి వలలోచిక్కుకుని, డబ్బులు పోగొట్టుకుని సామాన్యులు జేబులు గుల్ల చేసుకుంటున్నారు. వీరిలో అత్యధికంగా చిరు వ్యాపారులు, విద్యార్థులు ఉండటం ఆందోళన కలిగించే విషయం. తక్కువ సమయంలోనే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చనే అత్యాశతో వారు చితికిపోతున్నారు. బెట్టింగ్ ఊబిలో కూరుకుపోయి బయటకు రాలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. హైదరాబాద్ లో ఆన్ లైన్ విధానంలో బెట్టింగ్ కు పాల్పడుతున్న ముఠాను మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు .

# సంపాదకీయం

## ఎన్నికల వేళ సరిహద్దు డ్రామాలు

దేశ సార్వభౌమాధికారానికి, సమగ్రతకు హానిచేసే పనులను ఏ దేశం కూడా సహించదు. మరి అలాంటి ప్రవర్తనను ఈ మధ్య కాలంలో చైనా మన పట్ల అనుసరిస్తోంది. గడిచిన దశాబ్ద కాలంగా భారత్, చైనా దేశాల మధ్యలో సత్సంబంధాలు లేవు. ఇరు దేశాలు ఒకదాని పట్ల ఒకటి అంటీముట్టనట్లుగానే వ్యవహరిస్తున్నాయి. దీనికి కారణం అనేక రాజకీయ, భౌగోళిక, ఆధిపత్య కారణాలు ఉండటమే. ఆసియా ఖండంలోనే భారత్, చైనాలు రెండు అతిపెద్ద దేశాలు. ప్రస్తుతం భారత్, చైనా రెండు దేశాల మధ్య నెలకొన్న సరిహద్దు వివాదం రోజురోజుకు ముదురుతోంది. గతంలో ఇదే విషయమై ఇరు సైన్యాలు డొక్లామ్ వద్ద బాహాబాహీకి తర్వాత గాల్వాన్ వద్ద కాల్పులకు సైతం దిగిన సంగతి మనకు తెలిసిందే. ఇలా వాస్తవ నియంత్రణ రేఖ(ఎల్ఏసీ)వద్ద ఒకవైపు ఉద్రిక్త వాతావరణం ఉంటే మరోవైపు చైనా ఎప్పటికప్పుడు కొత్త వివాదాలకు తెరలేపుతూ కయ్యానికి కాలు దువ్వుతూనే ఉంది.

భారత దేశ అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ముప్పై ప్రాంతాలకు చైనా చైనీస్, టిబెటన్, పిన్ యున్ భాషలలో నూతన పేర్లను పెడుతూ పౌర వ్యవహారాల మంత్రిత్వ శాఖ గత సోమవారం ఒక ప్రకటనను విడుదల చేసింది. చైనా మొత్తం అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్ లేదా జాంగ్నాన్ అని పిలుస్తుంది. ఈ పేరుతోనే అక్కడి భూభాగాలలోని ప్రాంతాల పేర్లు మారుస్తున్నట్లు వివిధ కథనాలలో పేర్కొంది. అందులో 11 నివాస స్థానాలు, 12 పర్వతాలు, నాలుగు నదులు, ఒక సరస్సు, ఒక పర్వత ప్రాంతంతో పాటు కొంత భూభాగానికి నూతన పేర్లు పెడుతున్నట్లు వెల్లడించింది. ఇలా అరుణాచల్ ప్రదేశ్‌లోని భూభాగాలకు చైనా పేర్లు మార్చడం గత ఏడేళ్లలో ఇది నాలుగోసారి. మొదటిసారిగా 2017 లో 6 స్థలాలకు, 2021లో 15 స్థలాలకు పేర్లను మార్చింది. గతేడాది 11 ప్రాంతాల పేర్లు మార్చింది. ఈ సరిహద్దు వివాదం ఇప్పటికే ఇరు దేశాల మధ్య యుద్ధానికి దారితీసింది. ప్రస్తుతం అరుణాచల్ ప్రదేశ్ లోని 90 వేల చదరపు కిలోమీటర్ల భూభాగం తమదేనని చైనా వాదిస్తోంది. ఆక్సాయ్ చిన్ ప్రాంతంలోని 38 వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని చైనా ఆక్రమించిందని ఇండియా చెబుతుంది. భవిష్యత్తులో ఈ కొత్త పేర్లను చూపించి అంతర్జాతీయంగా చట్టబద్ధం చేసుకోవాలని చైనా భావిస్తుంది. ఈ పేర్లు మార్చడం ద్వారా తన వాదనలకు మరింత బలం చేకూరుతుందని చైనా ఆలోచిస్తుంది.

ఇలా ఉండగా, తమిళనాడులోని రామేశ్వరం, శ్రీలంకల మధ్యలో 281 ఎకరాల విస్తీర్ణం గల చిన్న ద్వీపం కచ్చాతీవు. ఇది తమిళనాడుకు 25 కి.మీల దూరంలో ఉంది. 17వ శతాబ్దం వరకు మధురై జమీందార్ ఆధ్వర్యంలో, తరువాత బ్రిటిష్ వారి కాలంలో మద్రాసు ప్రెసిడెన్సీలో అంతర్భాగంగా ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ప్రభుత్వ పత్రాలలో భారతదేశ ప్రాంతంగానే పేర్కొనబడింది. అయితే శ్రీలంక కూడా ఈ ద్వీపం పై తమకు హక్కులు ఉన్నాయని వివిధ సందర్భాలలో చాటుకుంటూ వస్తుంది. ఈ ద్వీపాన్ని రెండు దేశాల మత్స్యకారులు ఉపయోగించుకుంటున్నారు. ఇది కొన్నిసార్లు సరిహద్దు ఉల్లంఘనలకు, దేశాల మధ్య ఉద్రిక్తతలకు కూడా కారణం అవుతోంది. కాలక్రమంలో కచ్చతీవుకు సంబంధించి ఇరు దేశాల మధ్య రెండు ముఖ్యమైన సమావేశాలు 1974లో జరిగాయి. ఈ రెండు సమావేశాల అనంతరం కచ్చతీవు ద్వీపాన్ని శ్రీలంకకు ఇస్తున్నట్లు నాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రభుత్వం నిర్ణయించింది. అయితే వలలు ఆరబెట్టుకునేందుకు భారతీయ మత్స్యకారులను, ద్వీపంలోని చర్చికి వీసా లేకుండా సందర్శకులను అనుమతించేలా మాత్రం ఒప్పందం చేసుకున్నారు.

ఇందిరాగాంధీ ప్రభుత్వం నిర్ణయంపై అప్పటి తమిళనాడు సీఎం కరుణానిధి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 1976లో భారత్, శ్రీలంక మధ్య సముద్ర సరిహద్దుకు సంబంధించి మరో ఒప్పందం జరిగింది. దీనిలో భారత మత్స్యకారులు, ఫిషింగ్ ఓడలు శ్రీలంక స్పెషల్ ఫైనాన్స్ జోన్లోకి ప్రవేశించరాదని కరాఖండిగా పేర్కొబడింది. ఈ అంశం కచ్చతీవు ద్వీప వివాదానికి మరింత ఆజ్యం పోసింది. తమిళనాడు మత్స్యకారులు తీవ్ర అసహనానికి, ఆగ్రహానికి గురైనారు. 1977 ఎమర్జెన్సీ తర్వాత కచ్చతీవు ద్వీపాన్ని భారత్‌కు తిరిగి ఇవ్వాలని కోరుతూ తమిళనాడు శాసనసభలో తీర్మానం చేశారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వం కూడా కచ్చతీవు ద్వీపం మీద సరైన దృష్టి పెట్టలేదు. భారత్ పై పట్టు సాధించేందుకు ఏ అవకాశాన్నీ చైనా వదలడం లేదు. దానిలో భాగంగానే భారత్ చుట్టూ అనేక సైనిక స్థావరాలను ఏర్పాటు చేసుకుంటుంది.

అలాంటి చైనా చూపు భారత్ భూభాగానికి అతి సమీపంలో ఉన్న కచ్చతీవు ద్వీపంపై పడింది. కానీ మొన్నటి వరకు నిశ్శబ్దంగా ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ, అరుణాచల్ ప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు చైనా పేర్లు మార్చడంతో అకస్మాత్తుగా కచ్చతీవు వివాదాన్ని ఎన్నికల సమావేశంలో తెరపైకి తెచ్చారు. ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా కేంద్ర ప్రభుత్వం ఆలోచించి అడుగులు వేస్తోంది. అంటే ఒకేసారి తమిళ ప్రజల మన్ననలతోపాటు ఓట్లను సాధించవచ్చునని. అలాగే శత్రు ఆలోచనలను ముందే పసిగట్టి ఇక్కడ పై చేయి సాధించవచ్చునని. పథకం ప్రకారం గత వారం రోజులనుండి కచ్చతీవు ద్వీప విషయం పదేపదే మాట్లాడుతున్నారు. ఏదిఏమైనా ఎన్నికల వేళ డ్రాగన్ సరిహద్దు డ్రామాలు, దానిని రక్తికట్టించే పాలకుల ప్రయత్నాలు ప్రజలు గమనిస్తున్నారు.

# పెడతి చేసే పొదుపు... భవిష్యత్ బాటకు వెలుగు




పొదుపు చాలా మంచి అలవాటు.. ఆదా చేసిన డబ్బు ఏదైనా అత్యవసర వైద్య పరిస్థితి వంటి కఠినమైన సమయాల్లో ఉపయోగించ బడుతుంది. పెట్టుబడి ద్వారా ఎక్కువ డబ్బును సృష్టించడానికి కూడా దీనిని ఉపయోగించవచ్చు. నేటి మహిళ కుటుంబ ఆదాయంలో భాగస్వామిని అవుతున్నది. అటు తాను ఎంచుకున్న జీవనాధారం లోనూ, ఇటు ఇంట్లోనూ తన బాధ్యతలను ఎంతో సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నది. అయితే చాలా మంది మహిళలు పొదుపు, మదుపుల విషయంలో అంత ఆసక్తి కనబరచడం లేదనేది నగ్న సత్యం. పొదుపు అంటే వచ్చే ఆదాయంలో ఖర్చులు పోను మిగిలిన దానిలో కొంత భవిష్యత్ అవసరాలకు వెనుకేసుకునే డబ్బు అనుకునేవి గత రోజులు . పొదుపు చేసాక మిగిలిందే ఖర్చు చేయాల్సిన పరిస్థితులు నేడు. పొదుపే భవిష్యత్తులో ప్రణాళిక వేసుకున్న అవసరాలకు, అంచనాలో లేని, ఆకస్మికంగా వచ్చిపడే అవసరాలకు, అలాగే రిటైర్మెంట్ జీవితానికి... ఇలా చాలా సందర్భాల్లో ఆదుకుంటుంది. పొదుపు, మదుపు... ఒకటేనని అపోహకు తావివ్వకుండా ఈ రెంటి మధ్య చాలా వ్యత్యాసం ఉందని గుర్తెరుగాలి. సాధారణంగా బ్యాంకు, పోస్టాఫీసుల్లో సేవింగ్ అకౌంట్, ఫిక్స్డ్ డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, ఈపిఎఫ్, పిపిఎఫ్, సేవింగ్ సర్టిఫికెట్స్... ఇవన్నీ పొదుపు వర్గంలోకి వస్తాయి. ఇక వివిధ కంపెనీ వాటాలు, మ్యూచువల్ ఫండ్స్ వగైరాల్లో పెట్టే పెట్టుబడిని పొదుపు అనే కన్నా మదుపు అనడం సమంజసం. అలాగే ఎక్కువ వడ్డీ ఆశతో బిచాణా ఎత్తేసే కంపెనీలు, స్కీములలో పెట్టేది కూడా పొదుపు కాదు. పదవీ విరమణ తరువాత, లేదంటే ఇతరత్రా పెద్ద మొత్తంలో డబ్బు చేతికి అందినప్పుడు దాన్ని ఏక మొత్తంలో ఖర్చు పెట్టేయకుండా శేష జీవితం సజావుగా గడపడం కూడా పొదుపు లాంటిదే. అయితే క్రమం తప్పకుండా నిర్ణీత, ఆపై మొత్తం నిరంతరం పక్కన పెడుతూ ఉండే ప్రక్రియనే నిజమైన పొదుపు అని అనాలి. మనలో చాలా మందిలో పొదుపు అనగానే 'పిసినారి' తనం తో పోల్చుతారు. కానీ పొదుపు అనేది త్యాగం. వచ్చిన ఆదాయాన్నంతా ఖర్చు పెట్టేస్తే అప్పులు తప్పవు. అలాగే ఆదాయానికి మించి ఖర్చు చేసే తత్వం అలవాటుగా మారే ప్రమాదం లేకపోలేదు. అలా కాకుండా మన ఆదాయాన్ని బట్టి మన అవసరాలను అదుపులో పెట్టుకుని ఎంతోకొంతైనా సరే డబ్బు వెనకేసుకోవడం అలవర్చుకోవాలి. ఇందులో భాగంగా అనవసరం అనుకున్న ఖర్చులను తగ్గించుకోవడమో, కొన్ని సుఖాలను, సరదాలను త్యాగం చేయడమో చేయాలి. ఈ పొదుపుతో ఇంకాస్త డబ్బు ఆర్జించినట్టే అవుతుంది. అయితే పొదుపు విషయంలో కఠినం అనిపించినా నిర్ణయాత్మకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఇతర ఖర్చుల ఒత్తిడికి తలొగ్గి, పొదుపు చేయాల్సిన మొత్తాన్నీ వ్యయం చేస్తే ఇక పొదుపు కొనసాగదు.

అందుకే చేతికి డబ్బు రాగానే పొదుపు చేయాలనుకున్న మొత్తాన్ని ముందు పొదుపు చేసి, వెహికిల్ లోన్, హౌజింగ్ లోన్, క్రెడిట్ కార్డ్ వగైరా పేమెంట్లు ఉన్నట్లైతే అవి కూడా కట్టేసి ఆ తరువాతే మిగతా ఖర్చులు పెట్టాలి. మహిళల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు నిర్వహిస్తున్నాయి. ఆడపిల్లలకు పిపిఎఫ్ తరహాలో సుకన్య సమృద్ధి యోజన గత సంవత్సరం అందుబాటులోకి వచ్చింది. దాదాపు అన్నీ బ్యాంకుల్లో మహిళలకు వివిధ సదుపాయాలను కల్పిస్తున్నాయి. వీరు నిర్వహించే సేవింగ్ అకౌంట్ లకు మినిమమ్ బ్యాలన్స్ అంటూ లేకపోవడం, లావాదేవీలకు సర్వీస్ ఛార్జీలు మినాహాంచడం, ఎక్కువ వడ్డీ అందించడం, ఇన్సురెన్స్ కల్పించడం మొదలైన ప్రయోజనాలు అందిస్తున్నాయి. వీరికి ప్రత్యేకంగా వివిధ అవసరాలకు, వ్యాపారాలకు లోన్స్ ఇవ్వడమే కాకుండా వడ్డీలో కూడా రాయితీలు ఇస్తున్నారు. దుస్తులు, గృహోపకరణాలు వగైరా కొనుగోళ్లవిషయంలో అనవసరపు ధాంబికాలకు పోకుండా అవసరంమైనవేమిటో చూసుకోవాలి. రోజువారి ఖర్చులను నిత్యావసరాలు, అదనపు ఖర్చులు, ఆస్పత్రి, మందులు... ఇలా రాసి పెట్టుకోవాలి. ఈ చిట్టా మన ఆదాయవ్యయాలను ప్రతిబింభించేలా ఉండాలి.

ఐదేళ్లకు చేసిన పొదుపు, గృహ రుణాల చెల్లింపులు, పిల్లల స్కూల్ ఫీజులు, ఇన్సూరెన్స్ ప్రీమియంలు, మందులు, ఆస్పత్రి ఖర్చులు, స్వచ్ఛంధ సంస్థలకు ఇచ్చే విరాళాలు... వీటిపై ఇన్‌కం టాక్స్ మినహాయింపు ఉంటుంది. ఇదికాక ప్రత్యేకంగా మహిళలకు అదనంగా ఇన్‌కం టాక్స్ పరిమితి ఉంటుంది. ఆధునిక మహిళలకు ప్రత్యేకంగా పలు ఇన్సురెన్స్ కంపనీలు మెడికల్ పాలసీలను అందిస్తున్నాయి. ఇన్సురెన్స్ ఉన్నా నగదు రహిత చికిత్స పొందనియెడల సదరు సంస్థనుంచి పరిహారం పొందడానికి ఆస్పత్రి, మందుల బిల్లులు సకాలంలో పొందుపరచాల్సి ఉంటుంది. అనారోగ్యాలు, అకస్మిక ప్రయాణాలను ఊహించలేం. ఇవి మినహా రాబోయే ఆర్థిక అవసరాలకు ముందుగానే బడ్జెట్ తయారు చేసుకోవాలి. పొదుపు, మదుపుల పై చక్కని అవగాహన కలిగి తదనుగుణంగా వ్యవహరించాలి. అయితే మన సేవింగ్, ఇన్వెస్ట్మెంట్ లకు ఒక లక్ష్యం తప్పక ఉండాలి. అలాగే భవిష్యత్ అవసరాల ప్రాధాన్యత క్రమం తప్పకూడదు. ఒక్కొక్క అవసరానికి తగ్గట్టుగా పొదుపులో, మదుపులో ఒక్కో వ్యూహం ఎన్నుకోవాలి. వాటిని తరచూ సమీక్షించడం మరవద్దు. ఏతావతా క్రమం తప్పకుండా నిరంతరం పొదుపు చేయడం, పొదుపును కూడా అనివార్యమైన ఓ ఖర్చుగా పరిగణించి, తప్పనిసరిగా పొదుపు చేయడం చాలా కీలకం అని గుర్తించాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# 'రాజ్యాంగ శిల్పి' మన భీంరావ్ రాంజీ అంబేడ్కర్



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

దేశ ప్రముఖ న్యాయవాది, విద్యాధికుడు, మేధావి, రాజ్యాంగ శిల్పి, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, కుల నిర్మూలన కృషీవలుడు, సంఘ సంస్కర్త, ఆర్థిక వేత్త, వక్త, ఎడిటర్, మానవ శాస్త్రవేత్త, తత్వవేత్త, రచయిత, దేశ తొలి న్యాయశాఖ మంత్రి (1947-51), అంటరానితనం వ్యతిరేకి అయిన డా: భీంరావ్ రాంజీ అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891న మౌ అనబడే ఊరిలో (నేటి యంపీ రాష్ట్రంలోని సెంట్రల్ ప్రావిన్స్‌లో) రాంజీ మలోజీ సాక్పాల్, భీమాబాయి దంపతులకు 14వ చివరి సంతానంగా జన్మించారు. మరాఠీ నేపథ్యం కలిగిన అస్పృశ్యులుగా పరిగణించబడే మహార్ కులానికి చెందిన అంబేద్కర్ తండ్రి బ్రిటీష్ ఇండియా ఆర్మీలో సుబేదార్‌గా సేవలు అందించారు. చిన్న వయస్సులోనే అనారోగ్య కారణంగా తల్లి, తొమ్మిది మంది తోబుట్టువులు మృత్యువాత పడగా ఇద్దరు అక్కుల, ఇద్దరు అన్నలు మాత్రమే మిగిలారు. తండ్రి మరో వివాహం చేసుకొన్న తరువాత తమ నివాసాన్ని బొంబాయ్‌కి మార్చారు. తన 15వ ఏటనే అంబెద్కర్ 9 ఏండ్ల బాలికను వివాహమాడారు.

విద్యాభ్యాసం:

పాఠశాలలో అంటరానితన దురాచారం మూలంగా ఓ మూలన కూర్చోవడం, అందరు తాగే నీళ్ళను సేవించే అవకాశం లేకపోవడం, ఇతర కుల వృత్తి సేవలు అందుబాటులో లేకపోవటంతో కఠోర శ్రమ చేస్తూ విద్యాభ్యాసం కొనసాగించారు. బరోడాలో ఎల్ఫిన్‌స్టోన్ కాలేజీ నుంచి బి. ఏ. (బొంబాయి యూనివర్సిటీ 1912) పూర్తి చేసి బరోడా మహారాజ సంస్థానం నుంచి ఆర్థిక సహాయం పొంది అమెరికా, బ్రిటన్, జర్మనీల్లో ఉన్నత విద్యను కొనసాగించి కొలంబియా యూనివర్సిటీలో ఎం. ఏ.(1915), ఆర్థికశాస్త్రంలో పిహెచ్‌డి (1927), యం యస్‌సి, డి.యస్‌సి(1923 లండన్ యూనివర్సిటీలో) పట్టాలు పొంది 1917లో తన 27వ ఏట స్వదేశం వచ్చి బరోడా పబ్లిక్ సర్వీస్‌లో సేవలు అందించారు. ఉద్యోగంలో కూడాఉన్నత కులాల వివక్షతో అంటరానితనం దురాచార విషవలయంలో చిక్కి పలు అవమానాలు ఎదుర్కొన్నారు. అతి చిన్న వయస్సులో డాక్టరేట్ పట్టా పొందిన అంబేద్కర్ విగ్రహాలు ప్రపంచంలోనే అత్యధికంగా ఊరు వాడల్లో కనిపించడం ఓ రికార్డుగా నిలుస్తున్నది.

సంఘ సంస్కర్త:

అంటరానితనం, అస్పృశ్యత వంటి అమానవీయ దురాచారాలకు వ్యతిరేకంగా నిన్న వర్గాలను చైతన్యపరిచే పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని అమలు పరిచారు. రాజకీయ వ్యవస్థలను అవగాహన చేసుకుంటూ సంఘ సంస్కరణల దిశగా కృషి చేయడం, నిమ్న వర్గాల్లో రాజకీయ చైతన్య తీసుకువచ్చే విధంగా సామాజిక సేవలు అందించారు. తన దళిత వర్గాల చైతన్యానికి ప్రాధాన్యతనిస్తూ "ఎడ్యుకేట్, ఎజిటేట్, అండ్ ఆర్గనైజ్" అనే నినాదాలతో అవగాహన కల్పించారు. వెనుకబడిన వర్గాలకు దేవాలయాల కన్న విద్యాలయాల అవసరం ఉందని నినదించారు. సమసమాజ స్థాపనకు, దురాచారాల విముక్తికి అన్ని వర్గాల ప్రజలకు విధిగా విద్య అందాలని సూచించారు. 1926లో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడిగా, 1935-37 మధ్య రెండేళ్లు ప్రభుత్వ న్యాయ కళాశాలకు ప్రిన్సిపల్‌గా కూడా పని చేశారు.

రాజ్యాంగ శిల్పి:

రిజర్వ్ బ్యాంక్ఆఫ్ ఇండియా(1935) ఏర్పాటులో ప్రముఖ పాత్రను వహించిన అంబేద్కర్ స్వతంత్ర భారతంలో నెహ్రూ నాయకత్వంలోకి కేబినెట్‌లో తొలి న్యాయశాఖ మంత్రిగా (15 ఆగష్టు 1947 - 06 అక్టోబర్ 1951) సేవలందించిన అంబేడ్కర్ అనంతరం "హిందూ కోడ్ బిల్"కు వ్యతిరేకంగా 1951లో మంత్రి పదవికి రాజీనామా చేశారు. భారత రాజ్యాంగ రచనకు నియమించిబడిన కమిటీకి చైర్మన్‌గా ప్రధాన భూమికను (29 ఆగష్టు 1947- 24 జనవరి 1950) నిర్వహించి రాజ్యాంగ శిల్పిగా పేరుగాంచారు. లోకసభ ఎన్నికల్లో ఓటమి చవిచూచినప్పటికీ రాజ్యసభ సభ్యుడిగా నియమించబడి తుది శ్వాస విడిచే వరకు (06 డిసెంబర్ 1956) సేవలు అందించారు. అంబేడ్కర్ మరణానంతరం 1990లో భారత రత్న పురస్కారాన్ని ప్రకటించారు.

అసాధారణ ప్రజాధరణ:

అంబేడ్కర్ అభిమానులు తనను "జై భీమ్", "బాబాసాహెబ్(గౌరవ తండ్రి)", భారత రాజ్యాంగ పితామహుడు(ఫాదర్ ఆఫ్ ఇండియన్ కానిస్టిట్యూషన్) అంటూ గౌరవించడం చూస్తున్నాం. ప్రపంచంలోనే 125 అడుగుల అతి పెద్ద అంబేడ్కర్‌విగ్రహాన్ని హైదరాబాదులో నిర్మించడం దాదాపు పూర్తి కావడం జరిగింది. తెలంగాణలోని సార్వత్రిక విశ్వవిద్యాలయానికి డా: బి ఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీగా నామకరణం చేయడం సముచితంగా ఉన్నది. కులం పేరుతో అణగదొక్కబడిన వర్గాలకు కులం ప్రాతిపదికన విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించిన అంబేడ్కర్ నిమ్న వర్గ పేదల పక్షపాతిగా పేరు తెచ్చుకున్నారు. కొన్ని సంవత్సరాలకు మాత్రమే ఉద్దేశించిన రిజర్వేషన్లను రాజకీయ వ్యవస్థలు పెంచి పోషిస్తూ అధికారంలోకి రావడానికి కుటిల నాటకాలు ఆడడం, మరికొన్ని వర్గాలను చేర్చడం, 50 శాతానికి మించి పోవడంతో ప్రతిభ కలిగిన ఇతర పేద యువతీయువకులు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారని చూస్తున్నాం. నేడు కులం ప్రాతిపదికన కాకుండాఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్యమాలు ప్రారంభం కావడం వింటున్నాం.

# మండుటెండల మరణాలను ఆపలేమా?

దక్షిణాసియాలోని దేశాల్లో భారతదేశం మండు టెండల మరణాల్లో అగ్రస్థానంలో ఉందని వచ్చిన ఒక అంతర్జాతీయ అధ్యయనం ఆందోళన కలిగిస్తోంది. 2019లో 33 వేలమంది కేవలం తీవ్రాతితీవ్రమైన ఎండల కారణంగానే చనిపోయారని చైనా నుంచి వెలువడిన ఆ నివేదిక తెలియజేసింది. ఉష్ణోగ్రతల్లో వస్తున్న అసాధారణ మార్పుల వల్ల ఎండలు మనిషి భరించలేని స్థితికి చేరడం చావులకు దారి తీస్తున్నదని ఆ నివేదిక విశ్లేషించింది. చైనాలోని జింగియా ఆస్పత్రికి చెందిన క్వాన్ చెంగ్ నేతృత్వంలో ఎండలపై ప్రపంచంలో మూడు దశాబ్దాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు, చావులపై నిర్వహించిన పరిశోధనల్లో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా పేరున్న వైద్య పత్రికల్లో ఒకటైన న్యూరాలజీ జర్నల్‌లో పరిశోధన ఫలితాలు ప్రచురించారు. ఇవి ఒక భారత్‌నే కాకుండా ప్రపంచాన్ని కూడా మేల్కొలిపాయి. జబ్బులతో కాకుండా చివరకు వాతావరణంలో వచ్చే మార్పులతో సంభవించే మరణాలను నియంత్రించే ఆధునిక వైద్య విధానాలను పరిశోధకులు కనుగొని మానవాళికి అందించాలని ఆ నివేదిక సూచించింది. భారతదేశంలో 2019లో 33 వేల మంది అసాధారణ ఎండలతో చనిపోతే, ఇందులో 18 వేల మంది (55 శాతం) సాధారణం కంటే అత్యధికంగా ఎండ వేడి కారణంగా మరణించారని, మరో 15 వేల మంది (45 శాతం) ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువకు పడిపోవడం మూలంగా చనిపోయారని నివేదిక వివరాలు వెల్లడించాయి. ఎండ వేడి చావులకు ఎక్కువగా పురుషులు బాధితులవుతున్నారని నివేదిక పేర్కొనడం గమనార్హం. ప్రపంచంలోని 204 దేశాలు, ప్రాంతాల్లో పరిశోధనను నిర్వహించారు.

దక్షిణాసియాలో భారత్‌పై ప్రభావం ఎక్కువగా ఉండగా, అత్యధికంగా మధ్య ఆసియాలో ఎండ మంటలకు జనం పిట్టల్లా రాలిపోతున్నారని పరిశోధన వివరాల్లో వెల్లడైంది. లక్షమంది పురుష జనాభాలో 7.7 శాతం ఎండలకు బాధితులవుతుండగా, మహిళలకు లక్ష జనాభాకు 5.9 శాతంగా ఉన్నది. అదే మధ్య ఆసియాలో లక్ష జనాభాకు 18 శాతం ప్రజలు ఎండలకు మాడిపోతున్నారని నివేదిక పేర్కొన్నది. నివేదికలోని అంశాలు భూతాపాన్ని అరికట్టడం కూడా పాలకుల ఎజెండాలో అగ్ర భాగానికి చేర్చాల్సిన అనివార్య పరిస్థితిని తెలియజేస్తున్నది. ఇప్పటివరకు వాతావరణ మార్పుల్లో అసమతుల్యతను పాలకులు తీవ్రమైన అంశంగా గుర్తించడం లేదు. ప్రపంచమంతటా భూగోళం ప్రతి ఏటా ఒళ్ళు గగుర్పొడిచేలా వేడవుతున్నా దానిని నియంత్రించే విధానాలు రూపు దాల్చడం లేదు. ఈ ఎండ మంటలు కూడా ఒక్కో దేశంలో ఒక్కో నెలలో ఒక్కో రూపంలో ఉంటున్నాయి. వాతావరణ సమతుల్యతకు సంబంధించి ఏ దేశానికాదేశం అక్కడి పరిస్థితులకు అనుగుణంగా విధానాలు యుద్ధ ప్రాతిపదికన రూపొందిస్తే తప్ప ఎండ మంటల మరణాలు ఆగవు. భారతదేశంలో ఏప్రిల్, మే, జూన్ 10 దాకా ఎండలు మండుతాయి. కాని ఈ మధ్య కాలంలో ఈ ఎండలు ఫిబ్రవరి నుంచే మండుతున్నాయి. ఏప్రిల్ నెలలో ఇప్పటికే 45 డిగ్రీల ప్యారెన్ హీట్‌ను దాటడంతో జనం



అల్లాడిపోతున్నారు. మే నెలలో 50 డిగ్రీలకు ఎండలు పెరుగుతాయనే వాతావరణ శాఖ అంచనాలు వింటేనే బెంబేలెత్తే పరిస్థితి కనిపిస్తున్నది. మే నెల ఎండల గండాన్ని ఎలా తప్పించుకోవాలని అంతా శీతల ప్రదేశాలకు వెళ్ళిపోయే పరిస్థితి కనిపిస్తున్నది. వాతావరణ అసమతుల్యత అసాధారణ స్థాయికి చేరడానికి మనుషుల చర్యలే తప్ప మరో కారణం కాదు. దేశమంతటా పచ్చదనాన్ని పెంచడానికి బదులు స్వార్థ ప్రయోజనాల కోసం తుంచుతున్నారు. పల్లెల్లోని గల్లీల నుంచి ఢిల్లీ దాకా పచ్చదనం శాతం రోజురోజుకూ తగ్గడమే తప్ప పెరిగిన దాఖలాలు లేవు. దీనికితోడు వాయు కాలుష్యం అగ్నికి ఆజ్యంలా తోడై మనుషుల ఆయుః ప్రమాణాలను తెగ్గోస్తున్నది. ఎండల్లో పని కోసం వెళ్ళిన వారు వడగాడ్పుల దెబ్బకు ఎక్కడ పడిపోతారో తెలియని పరిస్థితి నెలకొన్నది. దేశమంతటా గ్రీనరీ శాతం పెరిగితే తప్ప వాతావరణంలో అసాధారణ మార్పులను ఆపలేని దయనీయ పరిస్థితి కనిపిస్తున్నది. పట్టణీకరణ, ఆకాశ హర్మ్యాలను అభివృద్ధికి సూచికలుగా పాలకులు చూపిస్తున్నారు. కాని అక్కడ ఎంత శాతం గ్రీనరీ ఉంది అనేది చెప్పడం లేదు. అసలు గ్రీనరీ ఛాయల్లేని పట్టణాలు, గ్రామాలు ఎన్నో ఉన్నాయి. నిర్మాణాలకు నిర్దేశిత శాతం గ్రీనరీ ఉంటే తప్ప అనుమతులు ఇవ్వమనే విధానాలు పట్టణ ప్రణాళికల్లో చోటు చేసుకోకుంటే మండు టెండల మంటలు ప్రమాద ఘంటికలను మోగిస్తూనే ఉంటాయి. ప్రపంచంలో ఎండ వేడిమితో మూడు దశాబ్దాల్లో 5 లక్షల 20 వేల మంది చనిపోవడమో, రోగగ్రస్థులు కావడమో జరిగిందన్న నివేదికను చదివిన తర్వాతనైనా పాలకుల్లో మార్పు రావాలని ఆశిద్దాం.

## కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెంకటేష్



కొండపాక/వుదయం:
మండలంలోని వెలికట్టే గ్రామానికి చెందిన కొయ్యడ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యాడు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి చేతులు మీదుగా నియామక పత్రం శనివారం అందుకున్నాడు.కార్యక్రమంలో కొండపాక మండల పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బట్ట పర్శరాములు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము మల్లికార్జున్ మాదిగ, మండల కోఆర్డినేటర్ పంజా చిరంజీవి యాదవ్,దుద్దెడ గ్రామ శాఖ అధ్యక్షులు పంజా అఖిల్,వెలికట్టే గ్రామ శాఖ అధ్యక్షుడు పెరుగు తిరుపతి, ఉపాధ్యక్షుడు అమ్ముల కిషన్,నాయకులు మెరుగు ప్రభాస్, త్రినేష్,సిద్దులు,భాను ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ వడ్ల నగేష్ చారి...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ గ్రామ మాజీ సర్పంచ్ వడ్ల నగేష్ చారి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మే నెలలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని పట్నం మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీ గెలిపించే విధంగా ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారాముల పందిరిరాట వేడుకలు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ హరితవనం కాలనీలో సీతారాముల కల్యాణ మహోత్సవంలో భాగంగా కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో “పందిరి రాట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హరితవనం కాలనీ, కె అర్ సి అర్ కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై విజయప్రదం చేసారు. ఈ కార్యక్రమంలో హరితవనం కాలనీ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన భూపాలపల్లి ఎస్పీ

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి)



టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. స్టేషన్ లో రికార్డ్స్ ,కేసుల పురోగతి పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని,సంఘ విద్రోహ శక్తుల పైన నిఘా ఉంచాలని,తరుచుగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని సూచించారు తదుపరి సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు,ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు పోలీస్ వారి ఆదేశాలు ధిక్కరిస్తే కేసులు నమోదు చేసి జైల్ కి పంపిస్తామని,తీరు మార్చుకోకుంటే పిడి యాక్ట్ కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.మానేరు వాగులోనూ అక్రమ ఇసుక రవాణా చేసే అవకాశం వున్న స్థలాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఎసై ప్రసాద్ కి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ సంపత్ రావు, చిట్యాల సీఐ మల్లేశ్ , టేకుమట్ల ఎసై ప్రసాద్ ఉన్నారు,

# ఖమ్మం కూరగాయల మార్కెట్ లో తాండ్ర వినోద రావు సతీమణి విస్తృత ప్రచారం



ఖమ్మం ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి ):ప్రచార పర్వంలో దూసుకుపోతున్న ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయం కోసం వారి సతీమణి వినీల రావు రంగంలోకి దిగారు. ఖమ్మం పట్టణంలో ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. టూ టౌన్ లోని 50వ డివిజన్ పరిధిలో ఉన్న కూరగాయల మార్కెట్ లో శనివారం ఉదయం వినీల రావు తమ చిన్న కుమారుడు వినయ్ రావు, టూ టౌన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి మహీందర్ సింగ్ రాజ్ పుత్ తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. కూరగాయల వ్యాపారులను, ప్రజలను కలిసి బీజేపీ అభ్యర్థిగా బరిలో ఉన్న తన భర్త తాండ్ర వినోద్ రావుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. భారత్ ను అభివృద్ధి పథంలో దూసుకుపోయేలా చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మూడో సారి అధికారంలోకి రావడానికి, వారు సంకల్పించిన 400 సీట్లు కూటమికి లభించేందుకు సహకరించాలని వినీల రావు కోరారు. వినోద్ రావు కి ఓటు వేస్తే మోడీకి వేసినట్లేనని ఆమె చెప్పారు. రాష్ట్ర స్థాయి అథ్లెట్ అయిన వినయ్ రావు కూడా వ్యాపారులను, అక్కడకు వచ్చిన యువకులను కలిసి బీజేపీ కరపత్రాలు పంచిపెట్టి, కమలం గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఖమ్మంలో ఇంటింటి ప్రచారంలో వస్తున్న ప్రజా స్పందన చాలా బాగుంది. మెజారిటీ ఓటర్లు బహిరంగంగా మోడీ గారికే తమ ఓటని చెబుతున్నారు. మోడీ పథకాలు సామాన్య ప్రజలకు అందాయి. ఈ సారి ఖమ్మంలో కమలమే నన్న నమ్మకం ఇంకా పెరిగింది,” అని వినీల రావు చెప్పారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, భద్రాచలం ప్రభారి సన్నే ఉదయ్ ప్రతాప్, జిల్లా అధికార ప్రతినిధి ధనియాకుల వెంకటనారాయణ యాదవ్, పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ శాసనాల సాయిరాంలతో పాటు సీనియర్ నాయకులు మేకల నాగేందర్, దాసరి మధు, ఈశ్వర ప్రగడ లలిత, నక్క రవి గౌడ్, ఫణి కుమారి, రజని రెడ్డి, నీలిమ, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్, కృష్ణ చారి, నటరాజ్, కళ్యాణ్, అనిత ఈ ప్రచారంలో కార్యకర్తలు అభిమానులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులు తమ పరిమితికి మించి వైద్య సేవలు అందించకూడదు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి. సి. సుబ్బారాయుడు**





మంచిర్యాల ఏప్రిల్ 13వు దయం :జిల్లాలోని గ్రామీణ వైద్యులు (ఆర్. ఎం. పి. %డ% పి. ఎం. పి.) తమ పరిమితికి మించి వైద్య సేవలు అందించకూడదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి. సి. సుబ్బారాయుడు అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు, గ్రామీణ వైద్యులు అందించవలసిన సేవలపై జిల్లాలోని ఆర్. ఎం. పి. %డ% పి. ఎం. పి. లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు తమ పరిధిలో వైద్య సేవలు అందించాలని, పరిమితికి మించిన వైద్యం చేయకూడదని తెలిపారు. గ్రామీణ వైద్యులు వైద్యం అందిస్తున్న కేంద్రంపై ప్రథమ చికిత్స కేంద్రం అని ఉండాలని, ఈ ప్రథమ చికిత్స కేంద్రంలో పడకలు ఉండకూడదని, ఎలాంటి నమూనా మందులు ఉండకూడదని, ఎలాంటి యాంటిబయాటిక్స్ వినియోగించకూడదని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత కారణంగా వడదెబ్బకు గురైన బాధితులకు ప్రథమ చికిత్స అందించి సమీప ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన చర్యలు, వడదెబ్బ బాధితులు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అత్యవసర సేవల నిమిత్తం 108 అంబులెన్స్ లను వినియోగించి ప్రభుత్వ ఆసుపత్రులకు మాత్రమే తరలించాలని, ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. వైద్యులు నిబంధనలు ఉల్లంఘించినట్లయితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వైద్యులు శివప్రతాప్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, తెలంగాణ ఆర్. ఎం. పి., పి. ఎం. పి. సంక్షేమ సంఘం, అనుభవ వైద్య సంఘం ప్రతినిధులు, జిల్లాలోని 18 మండలాల నుండి మారుమూల ప్రాంతాలలో పని చేస్తున్న 285 మంది గ్రామీణ వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆరెస్సెస్ మోడీ ఫాసిజాన్ని అడ్డుకట్ట వేయటానికి పోరాటాలకు సిద్ధం కావాలి

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మోకాళ్ళ మురళి కృష్ణనీ గెలిపించండి న్యూడెమోక్రసీ నేతలు సాధినేని వెంకటేశ్వర్లు**

**అవునూరి ,మధు పిలుపు..**




మహబూబాబాద్ ,ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి): మోడీ 10 ఏళ్ల పాలనలో దేశవ్యాప్తంగా హిందుత్వ ఫాసిస్టు శక్తులు పెట్రేగిపోయాయని,దళితులపైన, ఆదివాసీల పైన, మహిళల పైన, మైనారిటీ లపైన దాడులు, హింస పెరిగిపోయాయని, ముస్లిం, క్రిస్టియన్ తదితర మైనారిటీ మతాలకు వ్యతిరేకంగా హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశ సమైక్యతకు, లౌకిక,ప్రజాస్వామిక విధానాలకు తూట్లు పొడుస్తున్నారని సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ రెండు సంస్థల రాష్ట్ర నేతలు సాదినేని వెంకటేశ్వరరావు, ఆవునూరి మధులు విమర్శించారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సదస్సు మహబూబాబాద్ పట్టణంలోని ముదిరాజ్ భవనంలో నిర్వహించారు.గౌని ఐలయ్య, బండారి ఐలయ్యల అధ్యక్షతన జరిగిన సదస్సులో సాదినేని, మధులు ప్రసంగిస్తూ మణిపూర్లో మైనారిటీ తెగలపై ఎడతెగని హత్యాకాండ కొనసాగిస్తున్నారని, రామ మందిర నిర్మాణం, పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 రద్దు తదితర చట్టాలతో మైనారిటీలను కేంద్రంగా చేసుకొని దాడులు చేస్తూ, వారిని అభద్రతా భావానికి గురిచేస్తున్నారని అన్నారు. వామపక్ష తీవ్రవాదం,అర్బన్ నక్సలైట్లు లాంటి ముద్రలతో మేధావులపై, లౌకిక,ప్రజాస్వామిక వాదులపై, ఆలోచనా పరులపై పాశవిక నిర్బంధాన్ని అమలు చేస్తున్నారని, రాజ్యాంగ పరంగా ఏర్పడిన సంస్థలను తన చెప్పు చేతల్లో పెట్టుకుని మోడీ ప్రభుత్వం చట్టసభలను నామమాత్రం చేస్తున్నదని,ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులను, ముఖ్యమంత్రులను అరెస్ట్ చేస్తున్నదని,ఒక్క మాటలో చెప్పాలంటే పార్లమెంటరీ ఫాసిజాన్ని దేశం లో అమలు చేస్తున్నదని అన్నారు.భారత రాజ్యాంగాన్ని మార్చ చూసే బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు శక్తుల ప్రమాదాన్ని అడ్డుకోవాలని, ఈ పార్లమెంటు ఎన్నికలలో బిజెపిని, దాని మిత్రపక్షాలను ఓడించాలని సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీల తరపున పిలుపునిచ్చారు.భూమి,భుక్తి, విముక్తి లక్ష్యంతో విప్లవకారుల నాయకత్వాన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక పోరాటాలు జరిగాయని,ప్రధానంగా గోదావరి
లోయలో అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నాయకత్వాన ప్రారంభించబడి, గత ఐదున్నర దశాబ్దాలుగా కొనసాగుతున్న ప్రతిఘటనా పోరాటం అనేక విజయాలు సాధించిందని, లక్షలాది ఎకరాల భూములను ఆదివాసి, గిరిజన, దళిత వర్గాలకు సాధించి పెట్టిందని అన్నారు. భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు, ఫారెస్ట్, రెవెన్యూ వారి దోపిడీకి వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటాల ఫలితంగా ప్రజలు దోపిడీ, అణిచివేతల నుండి కొంతమేర ఉపశమనం పొందారని,తాము మనుషులమేనని తలెత్తుకొని తిరిగేలా విప్లవోద్యమం వారికి ఆత్మ గౌరవాన్ని అందించిందని అన్నారు.ఇలాంటి విప్లవ పోరాట వారసత్వ చరిత్ర కలిగిన సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ప్రజలపై జరుగుతున్న అన్ని రకాల దోపిడీ, అణిచివేతలకు, నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడిందని, సారా కాంట్రాక్టర్ల, తునికాకు కాంట్రాక్టర్ల దోపిడీకి అడ్డుకట్ట వేసిందని, కూలి రేట్లు, పాలేరుల సమస్యలపై సంఘటిత ప్రజా పోరాటాలు అనేకం నిర్వహించిందని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం,ఆదివాసీ జిల్లాల ఏర్పాటు కోసం,బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధన కోసం, సీతారామ ప్రాజెక్టు ద్వారా ఏజన్సీ సాగునీటి సౌకర్యం కల్పించాలని పోరాడిందని, ఏజెన్సీ ప్రాంత ప్రజల ప్రధాన సమస్య గా కొనసాగుతున్న పోడు భూములకు పట్టాలివ్వాలనే డిమాండ్ తో పాటు భూస్వాముల ఆక్రమణలోని ప్రభుత్వ భూములను సాధించుకోవటానికి పోరాడిందని అన్నారు.సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ నుండి మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి గా పోటీ చేస్తున్న మోకాళ్ళ మురళీక్రిష్ణను గెలిపించాలని, తద్వారా ప్రతిఘటనా పోరాటాలకు మద్దతు నందించాలని సాదినేని వెంకటేశ్వరరావు, ఆవునూరి మధులు పిలుపు నిచ్చారు.ఈసదస్సులో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె గోవర్ధన్,ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి,పార్లమెంట్ అభ్యర్థి మోకాళ్ళ మురళీక్రిష్ణలు ప్రసంగించారు.ఈసదస్సులో పార్లమెంటు ఎన్నికల కన్వీనర్ గా జె సీతారామయ్య, కో కన్వీనర్ గా బండారి ఐలయ్య,ఎన్నికల ఏజంటుగా గౌని ఐలయ్యతో పాటు 14 మందితో ఎన్నికల స్టీరింగ్ కమిటీని ఎన్నుకొన్నారు.అనంతరం ముదిరాజ్ సంఘ భవనం నుండి వివేకానంద సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు..ఈకార్యక్రమంలో రెండుపార్టీల,ప్రజాసంఘాల రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు జడ సత్యనారాయణ, నందగిరి వెంకటేశ్వర్లు, యాకన్న,శివ్వారపు శ్రీధర్, ఇడంపాక శ్రీశైలం, తుపాకుల నాగేశ్వరరావు,ఊకె పద్మ, మోకాళ్ళ రమేశ్,హెచ్ లింగ్యా,గౌని నాగేశ్వరరావు, చారి హరీష్, బట్టు చైతన్య, బోనగిరి మధు,తిరపతమ్మ, కొక్కు సారంగపాణి,తుడుం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్ కు మంత్రి పొంగులేటి ఆత్మీయ పలకరింపు



పాలేరు ఏప్రిల్ 13( వుదయం ప్రతినిధి):కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకుడు హఫీజ్ ఇంటికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా హఫీజ్ , వారి కుటుంబ సభ్యులు మంత్రికి ఆహ్వానం పలికి అతిథి మర్యాదలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బస్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మంత్రి పొంగులేటి



పాలేరు ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి):తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా హైదర్ సాయిపేట గ్రామంలో జరిగిన శ్రీశ్రీశ్రీ లింగా బస్వేశ్వరస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపనలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు.
ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.


## నూతన గృహప్రవేశ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి ): మండలం మైలారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు భీమా రెడ్డి నూతన గృహప్రవేశం వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సి రెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు ఉల్లెంగల నర్సయ్య, తొర్రురు మండల అధ్యక్షులు సంతోష్, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, మాచర్ల ప్రభాకర్, సిరికొండ కృష్ణారెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, దేవస్థానం డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఈ రెడ్డి నర్సింహరెడ్డి , బీరం వెంకట్ రెడ్డి, లేత ఆకుల రత్నాకర్ రెడ్డి, యాదవ రెడ్డి, మైపాల్ రెడ్డి శ్రీపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గూగులోత్ శ్రీనివాస్ నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఈ రెడ్డి ఎల్లారెడ్డి, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్ , గ్రామ ఉపాధ్యక్షులు చెడుపాక యాకయ్య, ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆట మొదలైంది లో ఫస్ట్ పార్ట్....

## బి ఆర్ ఎస్ కు రాజీనామా కాంగ్రెస్ లో చేరిక



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 13( వుదయం ప్రతినిధి)
గత రెండు రోజుల క్రితం ఆట మొదలైంది వచ్చే మున్సిపల్ ఎన్నికల వరకు పేట బి ఆర్ ఎస్ పరిస్థితి ఏమిటి అనే శీర్షిక వుదయం దినపత్రికలో ప్రచురితమైంది. ఇందులో భాగంగా నారాయణపేట మున్సిపల్ వైస్ చైర్మన్ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకుడు హరి నారాయణ బట్టడ్ గత రెండు రోజుల క్రితం బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గడిచిన 10 సంవత్సరాల పాలనలో తనకు తీరని భంగపాటు జరిగిందని, తన వార్డుతో పాటు పట్టణంలోని వార్డులలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని, నిరంకుశ పాలన కొనసాగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన అవమానం భరించలేక భారత రాష్ట్ర సమితి పార్టీకి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. ఆయనతోపాటు మరికొంతమంది పార్టీకి రాజీనామా చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

**కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం...**

నారాయణపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ హరినారాయణ్ బట్టడ్ డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి ,మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, సరాఫ్ నాగరాజు, సదాశివరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ సలీం, బుసయ్య స్వామి, సుధాకర్ తో పాటు తదితరులు ఉన్నారు.

# అంకితభావంతో పోలీసుల సేవలు ప్రజా భద్రతపై ప్రత్యేక శ్రద్ధ



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ సర్కిల్ పరిధిలోని పోలీసులు అంకిత భావంతో సేవలందిస్తూ ప్రజా భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రజలకు చేరువయ్యే విధంగా సేవలందిస్తున్నారు మహాదేవపూర్ సర్కిల్ పరిధిలోని సిఐ రాజేశ్వరరావు నేతృత్వంలో మహాదేవపూర్ ఎస్సై ప్రసాద్, కాళేశ్వరం ఎస్సై భవాని సేన్,లు తమ విధుల పట్ల అంకితభావంతో ప్రజా భద్రతపై చర్యలు చేపడుతూ నేరాల సంఖ్య నియంత్రించే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు దానిలో భాగంగా మహాదేవపూర్ మండలంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా మహదేవపూర్ ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నియంత్రించే కార్యక్రమాలు చేపడుతున్నారు దానిలో భాగంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన కార్యక్రమం నిర్వహించారు అదే క్రమంలో మహాదేవపూర్ మండలంలోని ట్రాక్టర్లకు, లకు అలర్ట్ ఇండికేషన్ రేడియం స్టిక్కర్లు అంటించడం జరిగింది.రేడియం స్టిక్కర్లు, నంబర్ ప్లేట్స్ లేని ట్రాక్టర్లు, వ్యాన్ లపై చర్యలు తీసుకోబడతాయని, ట్రాక్టర్, వ్యాన్ ల యజమానులు రేడియం స్టిక్కర్స్ మరియు నెంబర్ ప్లేట్స్ వేసుకోవాలి అని ఎస్సై వాహనదారులకు,అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నారు అదే కాక తమ ఫోన్లు పోగొట్టుకున్న పలువురు బాధితులు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేయగా పోలీసులు సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ టెక్నాలజీ ని ఉపయోగించి పోలీసులు తమదైన శైలిలో వాటిని ట్రేస్ చేసి సెల్ ఫోన్ లు పోగొట్టుకున్న బాధితులకు అందజేస్తున్నారు, రాబోవు పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా మహాదేవపూర్ మండలంలోని పాత నేరస్తులైన రౌడీ షీటర్ లను పోలీస్ స్టేషన్ కి పిలిపించి రాబోవు పార్లమెంట్ ఎలక్షన్ లో ఎలాంటి గొడవలకు పాల్పడోద్దని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కటిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారు,ప్రజలు, యువకులు, ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీల కార్యకర్తలు సోషల్ మీడియాలో ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, పోస్టులు పెట్టేవారిపై పోలీస్ నిఘా పెంచి సైబర్ క్రైమ్ కింద కేసులు నమోదు చేసే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలుస్తుంది రాత్రి సమయంలో జాతీయ రహదారిపై పశువులు సంచరిస్తూ రహదారి అడ్డంగా పశువులు వాహనదారులకు ప్రమాదాలు ఏర్పడే విధంగా ఉండడంతో పశువుల యజమానులు పశువులను రోడ్లపైకి వదిలేయకుండా పశు యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ రహదారి పై ప్రయాణించే వాహనదారులకు ప్రమాదాలు ఏర్పడకుండా ముందస్తుగా భద్రత చర్యలు చేపడుతున్నారు. అదే కాక ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకొని అధిక వడ్డీలతో వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారస్తుల ఆగడాలను అరికట్టే చర్యలు చేపట్టారు దానిలో భాగంగా మహాదేవపూర్ మండలంలో ఎలాంటి లైసెన్సు లేకుండా అధిక వడ్డీలకు డబ్బులు రుణాలు ఇచ్చి లబ్ధి పొందే వడ్డీ వ్యాపారస్తుల ఇళ్లలో పోలీసులు సోదాలు నిర్వహించి పలు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు, కాలేశ్వరంలోని అంతరాష్ట్ర వంతెన వద్ద పోలీసులు నిత్యం అలర్ట్ గా ఉంటూ వాహనాలను విశృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు దానిలో భాగంగా ఇటీవల కాలంలో భారీ మొత్తంలో రేషన్ బియ్యాన్ని స్వాధీన పరుచుకొని వాహనాలను స్విచ్ చేశారు మహాదేపూర్ సర్కిల్ పరిధిలోని పోలీసులు అంకితభావంతో సేవలందిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకుసాగుతు భద్రత, రక్షణకూ అధిక ప్రాధాన్యమిస్తూ శాంతిభద్రతలకు భంగం కలగకుండా ప్రజలు సంతోషంగా,

ప్రశాంతమైన వాతావరణం లో జీవించే విధంగా భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు మహాదేవపూర్ పోలీసులు ఆదర్శవంతమైన సేవలు అందిస్తున్నారని ప్రజలనుకుంటున్నారు.

# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు..!

**– ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ**



వరంగల్, ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి) : ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు శనివారం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన 25పైగా ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించడంతో పాటు వాహనదారులకు భారీ మొత్తం లో జరిమానాలు విధించారు.

అనంతరం ట్రాఫిక్ ఎసిపి మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీలు చేపట్టడం. జరిగింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రవే. వినియోగించుకోవాలి, ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసే వారిపై పోలీసులు తీసులు క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని.. అలాగే తమ మెకానిక్లులు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని, ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని. ఏసిపి తెలియజేసారు.

ఈ కార్యక్రమములో హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు షుకూర్ పాషా, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగబాబు, ట్రాఫిక్ ఎస్.ఐలు యుగేందర్, ఉమాకాంత్, సూర్యనారాయణ మరియు ఆర్ఎస్ఐలు పూర్ణచందర్ రెడ్డి, శ్రావణ్ కుమార్, భాను ప్రకాష్, నాగరాజు, రమేష్, మనోజ్ మరియు వేణు పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరువు, కాంగ్రెస్ లు దొందు దొందే...రెండు అవిభక్త కవల పిల్లలు.

**రేవంత్ సర్కారు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నది.**
**ఆరు గ్యారెంటీల అమలు చేయటం లో కాంగ్రెస్ విఫలం**
**మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్**
**కొండపల్లి శ్రీధర్ రెడ్డి**
**బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు**



మధిర ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి):అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు ఇచ్చి తెలంగాణ ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.

ఈరోజు మధిర పర్యటన సందర్భంగా స్థానిక బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను రేవంత్ సర్కారు నిలువునా దగా చేసిందని ఆరు గ్యారెంటీలు వట్టి బూటకమేనని తేలిపోయిందన్నారు. రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీ హామీపై కాంగ్రెస్ నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలని లిశ్రీధర్ రెడ్డిలి డిమాండ్ చేశారు కాంగ్రెస్ కరువు కవల పిల్లలని అనావృష్టితో తెలంగాణ వ్యాప్తంగా రైతన్న పంటలు నిలువునా ఎండిపోతున్నాయని పంట నష్టపరిహారాన్ని ఎకరాకు 25 వేల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసా పేరుతో ఎన్నికల సమయంలో ఊ దరగట్టిన కాంగ్రెస్ నాయకులు ముఖం చాటేసి తిరుగుతున్నారని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారానికి వస్తే కాంగ్రెస్ నాయకులను ఎక్కడకక్కడ రైతులు వ్యవసాయ కూలీలు,నిలదీయాలని శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే నరేంద్ర మోడీ 400 పార్లమెంటు సీట్లు గెలిచి ప్రధానమంత్రి గా చరిత్ర సృష్టించనున్న నేపథ్యంలో ఖమ్మం పార్లమెంటులో కూడా బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు మధిర పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు యువమోర్చ జిల్లా కార్యదర్శి కాసినా నాగభూషణం పట్టణ ప్రధాన కార్యదర్శులు బియ్యవరపు రామకృష్ణ, పగడాల నాగేంద్రబాబు ఉపాధ్యక్షులు మాదిరాజ్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన గుండా మధుకర్ రెడ్డి కి సన్మానం చేసిన పూర్వ విద్యార్థులు....

**-మండ నవీన్,చంద్ర మౌళి.**





బయ్యారం ,ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి): బయ్యారం గ్రామంలో పుట్టి పెరిగిన గుండా మధుకర్ రెడ్డి టీచర్ వృత్తి చేపట్టి ప్రగతిశీల భావాలతో మమేకమై సామాజిక చైతన్యంతో నిత్యనూతన అధ్యయనంతో స్వగ్రామంలోఎందరో విద్యార్థిని,విద్యార్థులకు వారి తల్లి దండ్రులకు తోటి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న స్నేహశీలి,మృదుస్వభావి, 28 సంవత్సరాలుగా టీచర్ వృత్తిపట్ల అంకిత భావంతో అకుంఠిత దీక్షా దక్షతలతో ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన గురువు గుండా మధుకర్ రెడ్డి.

స్వచ్ఛమైన గ్రామీణ నేపథ్యంలో పెరిగిన మీ నిర్మలమైన వ్యక్తిత్వం మిమ్మల్ని అగ్రస్థానంలో చేర్చడంతో పాటు విద్యార్థినీ విద్యార్థుల మనసులలో అగ్రపీఠాన్ని సైతం కైవసం చేసుకుంది మీ వ్యక్తిత్వం.మీ ఈ ప్రస్థానంలో మమ్మల్ని మరిచిపోక మీకు చేయూత నివ్వాలని 61 వసంతాలు పూర్తి చేసుకున్న ఈ వజ్రోత్సవ సంబ్రమ సంబురాల పర్వదిన వేళ మీ నిత్య సత్య శోభాయ జీవనం భోగ భాగ్య సంతోషాల మధ్య ఆయురారోగ్యాలతో దేవదేవతల దివ్యాశీస్సులతో దిగ్విజయంగా సతదా సర్వదా మున్ముందుకు సాగిపోవాలనీ, సాగిపోతుందని ఆకాంక్షిస్తూ...అక్షరాలు నేర్పిన గురువర్యులకు అందిస్తున్న పదవీ విరమణ అభినందన సన్మాన అక్షర పుష్పాంజ .

# బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయాంలో మంజూరైన రోడ్లను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడమే లక్ష్యమ.

**లింకు రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయరా.**
**కాంగ్రెస్ పార్టీకి ఈ మండల ప్రజలు ఓట్లు వేయలేదా.**
**ఎంపీపీ వేములపల్లి, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి.**



ఖానాపురం,ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి): బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంజూరైన బీటి రోడ్లన్నీటిని రద్దు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లక్షయమని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ గౌడ్ ఇంటి వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పాల్గొని మాట్లాడుతూ గత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ మండలంలోని అన్ని తండాలకు గ్రామాలకు లింకు రోడ్లను మంజూరు చేయించి ఆయా పనులను ప్రారంభించి కంకరపరిచగా అసెంబ్లీ ఎన్నికలు రావడంతో పనులు ఆలస్యం అయ్యాయని అసెంబ్లీ ఎన్నికలు అయిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి గెలిచి నాలుగు నెలలు కావస్తున్న నేటి వరకు అట్టి రోడ్ల నిర్మాణాలపై అధికారులతో సమీక్ష చేయకుండా రోడ్ల పరిస్థితిపై నాయకులు గానీ ఎమ్మెల్యేగానీ ఆరా తీయకపోవడం సిగ్గుచేటని ఆయన తెలుపుతూ, ఈ మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి ఓట్లు వేయలేదా ప్రజలు ఓట్లు వేయకుంటే 25వందల మెజార్టీ ఎలా వచ్చిందని తెలుపుతూ కాంగ్రెస్ పార్టీకి ఈ మండల ప్రజల మీద ప్రేమ గౌరవం ఎంత ఉందో రోడ్ల విషయంలో తెలుస్తుందని ఆరోపిస్తూ జీవోల గురించి అవగాహన లేని కాంగ్రెస్ చోటేమోటే నాయకులు మాట్లాడం హాస్యాస్పదంగా ఉందని తెలుపుతూ గతంలో అభివృద్ధి పనుల కోసం జీవోలను మంజూరు ఇచ్చిన కలెక్టర్ ప్రస్తుత కలెక్టర్ పి ప్రావీణ్య అని తెలుపుతూ, పాకాల రైతాంగానికి రెండో పంటకు నీటిని ఇవ్వడానికి కాంగ్రెస్ నాయకులు పాకాలకు ప్రాజెక్టు లేదని పాకాల ప్రాజెక్టుకు పైపులైను పైపులే లేవని రైతులకు మాయమాటలు చెప్పే ప్రయత్నం చేసిన నాయకులు ప్రస్తుతం పాకాల నరసప్పలో గోదావరి జలాలను ఎలా పోయిస్తున్నారో వారే ప్రజలకు ప్రత్యక్షంగా తెలపాలని డిమాండ్ చేస్తూ, తక్షణమే గతంలో మంజూరైన తండాల గ్రామాల బీటీ రోడ్లు లింక్ రోడ్ల ఆగిపోయిన పనులను పనులను పూర్తిచేసి గత ప్రభుత్వం కంటే ఇంకా ఎక్కువ నిధులు తెచ్చి మండలంలోని గ్రామాలలోని మిగిలిపోయిన అన్ని సిసి రోడ్లను బీటీ రోడ్లను నిర్మాణం చేసి గ్రామాల తండాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు ప్రభుత్వాన్ని ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు కుందనపల్లి శైలజసుధాకర్, మాజీ సర్పంచులు వల్లెపు సోమయ్య,తక్కలపల్లి బాబురావు, పోతరాజు కటయ్య, నాయకులు మర్రి రామస్వామి, బోడ పూలు నాయక్, గూగులోతు బాలునాయక్, జాటోత్ బాలు నాయక్, జాటోత్ సదర్ లాల్, ఎస్కే మౌలానా, జాటోత్ రమేష్, దేవేందర్, శీను, సదయ్య, నాగన్న, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకల్లో ఆర్యవైశ్య సంఘం నాయకులు



కల్వకుర్తి ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) కల్వకుర్తి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బృంగి ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు రైస్ మిల్ సంఘం నాయకులు ఆనంద్ కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు ఈ కార్యక్రమంలో నగర్ కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు కర్నూలు జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు లయన్ కల్మచర్ల రమేష్ నాగర్కర్నూల్ జిల్లా సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రాజకీయ కమిటీ చైర్మన్ వాస శేఖర్ జిల్లా సమన్వయకర్త కంది ప్రవీణ్ కొండూరు కృష్ణయ్య జూలూరు వీరేష్ ,అప్పాయిపల్లిశ్రినివాస్ తదితరులు ఉన్నారు

# చంద్రబాబువి మోసపు హామీలు ... ఎమ్మెల్యే అనంత.

**ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకం చంద్రబాబు**
**2014లో ఇచ్చిన హామీలు అమలు చేశారా?**
**డ్వాక్రా, రైతు రుణాల మాఫీ ఎందుకు చేయలేదు?**
**కూటమిలో ఒక్కొక్కరిది ఒక్కో మాట**
**నోటుకు సీట్లు అమ్ముకున్న చంద్రబాబు, లోకేష్**
**టీడీపీ నేతలే బహిరంగంగా ఈ విషయం చెబుతున్నారు**
**రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ అఖండ విజయం ఖాయం**
**ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ.**



అనంతపురం,,ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తీరు ఏరు దాటే వరకు ఓడ మల్లన్న.. ఏరు దాటాక బోడి మల్లన్న అనే చందంగా ఉంటుందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం..ఒక వేళ అధికారంలోకి వస్తే వాగ్దానాలను విస్మరించడం బాబు నైజమని అన్నారు. నగరంలోని 14వ డివిజన్లో 'ఇంటింటికీ వైసీపీ' నిర్వహించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అనంతపురం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రతి ఇంటికి వెళ్లి అందజేశారు. రానున్న ఎన్నికల్లో 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో రైతు, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని చెప్పిన చంద్రబాబు.. తీరా సీఎం అయ్యాక వాటిని ఎందుకు రద్దు చేయలేదని ప్రశ్నించారు. చివరకు మేనిఫెస్టో కూడా కనిపించకుండా చేసిన ఘనుడు చంద్రబాబని దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో కూటమి కట్టిన నేతల మాటలు ఒక్కొక్కరివి ఒక్కో రకంగా ఉన్నాయని అన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్పై బీజేపీ భిన్నవైఖరి అవలంభిస్తోందని, దీనిపై చంద్రబాబు సమాధానం ఇవ్వాలన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలను ప్రజలు నమ్మడం లేదని తెలిపారు. రాష్ట్రంలో మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే వైసీపీ మేనిఫెస్టో విడుదల చేయనున్నామని అన్నారు. గడిచిన ఐదేళ్లలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్రెడ్డిదని చెప్పారు. ఇక ఈ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లను చంద్రబాబు, లోకేష్ అమ్ముకున్నారని విమర్శించారు. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులే బహిరంగంగా చెబుతున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, ఎవరి పాలనలో ఎంత మంచి జరిగిందో చూడాలని కోరారు.

# నాగులమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన భోగ శ్రావణి



కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గం కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో నాగులమ్మ జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ కోరుట్ల రూరల్ మండల బిజేపి అధ్యక్షులు పంచర్ విజయ్ యూసఫ్ నగర్ మాజీ సర్పంచ్ తుకారాం గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మేయర్ నీలాగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు...

- కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిన వివిధ డివిజన్ల ప్రజలు.
- గతంలో వేసిన కమిటీలు చెల్లవు, త్వరలో నూతన కమిటీల ఏర్పాటు.
- కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు.







కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13,(వుదయం ప్రతినిధి ),కాంగ్రెస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మైనంపల్లి హన్మంతరావు, రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ బండ్రు శోభారాణి, టీపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ముఖ్య అతిథులుగా కేజీఆర్ కన్వెన్షన్ హాల్ లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆయా డివిజన్ల కార్పొరేటర్ల సమన్వయంతో వివిధ పార్టీల సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అనుచరులు దాదాపు వెయ్యి మందికి పైగా భారీ సంఖ్యలో అతిథుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అతిథులు, ప్రజాప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తూ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అతిథులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ...ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలన,కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపుకు అందరూ కృషి చేయాలని, మంచి నాయకత్వం కలిగిన సునీత మహేందర్ రెడ్డిని పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, అందుకు మనమందరం కృషి చేయాలని తెలియజేశారు. అదే విధంగా మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజికవర్గం స్థాయిలో ప్రస్తుతం ఎటువంటి పార్టీ జనరల్ బాడీ కమిటీలు, అనుబంధ కమిటీలు వేయకూడదని, ఒకవేళ వేసినా అవి చెల్లుబాటు కావని,పార్లమెంట్ ఎన్నికల అనంతరం నాయకులు, కార్యకర్తల పనితీరును బట్టి కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతీ బూత్ స్థాయి సమన్వయ కమిటీలు త్వరలోనే వేస్తామని, ఆ కమిటీల ఆధ్వర్యంలోనే ఎన్నికల్లోకి వెళ్ళడం జరుగుతుందని పార్లమెంట్ ఇన్చార్జి మైనంపల్లి హన్మంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కార్పొరేటర్లు ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ, కోలన్ వీరేందర్ రెడ్డి, జి. శ్రీనివాస్ యాదవ్, ప్రసన్న జగదీష్ యాదవ్, కో ఆప్షన్ సభ్యురాలు వాణి స్టీఫెన్ పాల్, ఎన్ఎంసీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఇందిరా, బి బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ మహిళా జెనరల్ సెక్రెటరీ రఫియా బేగం, సీనియర్ నాయకులు చల్లా సుధీర్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, ఆశి మల్లేష్, తలారి సాయి ముదిరాజ్, సురేందర్ కుమార్ యాదవ్, మహేందర్, సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ గుడికి రూ.11,000 ఆర్థిక సహాయం

- పడిగ నిర్మాణానికై ఎంపీటీసీ సిలివేరు విష్ణు విరాళం



మర్రిగూడ, ఏప్రిల్ 13, (వుదయం ప్రతినిధి): దామెర భీమనపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో కొలువై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి పడిగ నిర్మాణానికి పదకొండు వేల రూపాయాలను దామెర భీమనపల్లి ఎంపీటీసీ సిలివేరు విష్ణు ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీలకు, కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా, గ్రామ అభివృద్ధితో పాటు గ్రామంలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద మేతరి నడిమింటి శ్రీను, నడిమింటి పర్వతాలు, జిల్లా కృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా తిరుమలేష్, నడిమింటి జంగయ్య, రాములు, చెక్క శేఖర్, అంబల్ల రవి గౌడ్, చెక్క నర్సింహా, ఐతరాజు రమేష్ , చెక్క రమేష్, సుధాకర్, మెట్టు శ్రీకాంత్, సిరగోని శివ, బడే లక్ష్మీకాంత్, శివ, షేక్ సలీం, కొండూరు శేఖర్ గుప్త తదితరులు పాల్గొన్నారు

# జై స్వరాజ్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా కుమారి యామిని లక్ష్మీ



హైదరాబాద్ ఏప్రిల్ 13: జై స్వరాజ్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా కుమారి యామిని లక్ష్మీని ఆ పార్టీ జాతీయ అధినేత కాసాని శ్రీనివాసరావుగౌడ్ నియమించారు. హైదరాబాద్లోని మెట్టు గూడలో ఉన్న పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన పార్టీ సమావేశంలో యామినిని జాతీయ అధికార ప్రతినిధిగా పార్టీ ఖరారు చేసింది. ఈ సందర్భంగా పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావుగౌడ్ మాట్లాడుతూ ఉన్నత సమాజ నిర్మాణమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని పార్లమెంటు నియోజకవర్గ స్థానాలతో పాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి పోటీ చేస్తున్నామని కాసాని తెలిపారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా జై స్వరాజ్ పార్టీని స్థాపించిన జాతీయ అధ్యక్షుడు శ్రీ కాసాని శ్రీనివాసరావు గౌడ్ ఆలోచన విధానం, పార్టీ సిద్ధాంతాలు నచ్చి తాను పార్టీలో చేరినట్లు యామిని ఈ సందర్భంగా తెలిపారు. తనను పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా నియమించినందుకు ఆమె పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావుగౌడ్ కు, పార్టీ నాయకులకు పేరు పేరునా ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుంబాల పరశ రాములు గౌడ్, పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్, పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రామ్మూర్తి , పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడు గోలుకొండ రత్నం, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి సుగూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ,ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి): శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో పార్లమెంట్ నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఏటూరునాగారం ఐ.టి.డి.ఎ. పి.ఓ చిత్రామిశ్రా, భద్రాచలం ఎ ఎస్పీ, ట్రైనీ ఎస్పీ లతో కలిసి సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేలా ప్రతి పోలింగ్ కేంద్రాలలో, కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులైన కరెంటు, ర్యాంపులు, టాయిలెట్లు, త్రాగునీరు తదితర పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ సిబ్బంది క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల పై దృష్టి పెట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఎన్నికలు సాఫీగా సాగేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లు అలివేలు, నరసింహారావు, ఎ. ఆర్.ఓ లు, మాస్టర్ ట్రైనర్స్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే రాయపర్తి లో. అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో డాక్టర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 113 వ జయంతి ఉత్సవాలకు ఉదయం 10 గంటలకు ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆర్టికల్ 3 ప్రకారం ఏర్పడిన తెలంగాణ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు జిల్లా నాయకులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు అనుబంధ సంఘాలు యూత్ నాయకులు మహిళా సంఘాలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యదర్శి అన్ని గ్రామాల ప్రజలు మండల అధికారులు పెద్ద ఎత్తున విచ్చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# బీసీల ఆశాజ్యోతి బీపీ మండల్

### బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్



జడ్చర్ల ,ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి): బీసీల ఆశాజ్యోతి, బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ అని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి, కృష్ణ యాదవ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ 42వ వర్ధింతిని పుర స్కరించుకొని బీసీ సేన ఆధ్వర్యంలో శనివారం నాడు జడ్చర్ల పట్టణం సిగ్నల్ గడ్డ దగ్గర. బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్, మాట్లాడుతూ బిసి కమిషన్ 2వ చైర్మన్ బిపి మండల్ కృషిఫలితంగానే35సంవత్సరాలుగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలురిజర్వేషన్లుపొందుతున్నారని పాలకుల కుట్ర ఫలితంగా రిజర్వేషన్లు 20శాతం దాటడం లేదని విద్యా, ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లను పాలకులు కేవలం ప్రకటనలకే పరిమితం చేసి 10 శాతం కూడా అమలు చేయడం లేదని అన్నారు. బిపి మండల్ నివేదికలోని నలభై సిఫారసులను అమలు చేస్తేనే బీసీలకు ప్రజాస్వామ్యంలో సంపూర్ణ భాగస్వామ్యం లభిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బిపి మండల్ కు భారత రత్న కేటాయించాలని ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు బోధించాలని జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్య, ఉపాధి ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, పారిశ్రామిక రంగాలలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు అమలు అయినప్పుడే బీపీ మండల్ కు నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందని అన్నారు. కార్యక్రమంలో %వీ=ూా% సీనియర్ నాయకులు దగ్గుల బాలరాజ్, సామజిక వేత్త వడ్లని శేఖర్ యాదవ్ బీసీ సేన మండల అధ్యక్షులు బొలెమోని నిరంజన్, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్ బీసీసేన మండలప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, యాదయ్య యాదవ్ సత్యం, నాగ సాయిలు,బాలు నర్సిములు,శివన్న, రాము మహేష్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ ను తన నివాసంలో మర్యాద కలసిన కొరిపల్లి

### బుద్ధుడు విగ్రహాన్ని బహుకరించిన కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ



ఖమ్మం ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి):మాదిగ సంఘాల ఫ్రంట్ ఆధ్వర్యంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టి ఎం హెచ్ డి తెలంగాణ ఎం ఆర్ పి ఎస్ టి ఎం ఆర్ పి ఎస్ సంఘాల సంయుక్త నాయకత్వంతో ఈరోజు గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ని కలిసి దండోరా డప్పును బహూకరించి మాదిగల పది డిమాండ్ల పైన సీఎం రేవంత్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వనైనది అట్టి డిమాండ్లను సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినా వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన .... కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ రాష్ట్ర అధ్యక్షులు టీఎంహెచ్డీ వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటిక రాజు మాదిగ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు వేముల బలరాం మాదిగ టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఇచ్చిన దండోరా డప్పును కొట్టి ఎన్నికల శంఖారాం పూరించిన సీఎం రేవంత్ రెడ్డి తో మాదిగ సంఘాల ఫ్రంట్ రాష్ట్ర నాయకులు అధ్యక్షులు కందుల సాయినాథ్ మాదిగ మేళ్లచెరువు కృష్ణ బాబు మాదిగ రాష్ట్ర అధికార ప్రతినిధి కొట్టే పద్మయ మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ వెంకటరమణ మాదిగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జి జై బాలకృష్ణ రవిశంకర్ శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ దీక్ష స్వాములతో కలిసి బిక్ష చేసిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మండలం వేంపేట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ దీక్ష స్వాముల భిక్షా కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ దీక్ష స్వాములతో కలిసి బిక్ష చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు హనుమాన్ దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు

# తిలక్ నగర్ లో రోడ్డుపై కూలిన భారీ వృక్షం

అంబర్పేట, ,ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి): నల్లకుంట డివిజన్ తిలక్ నగర్ రోడ్డులో కిషన్ రావు హాస్పిటల్ వద్ద భారీ వృక్షం రోడ్డుపై కూలింది. విషయం తెలుసుకున్న అంబర్ పేట్ కంటేస్టంట్ ఎమ్మెల్యే శ్రీకాంత్ దేవరుప్పుల ఘటన స్థలానికి చేరుకుని జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ సిబ్బందికి, స్థానిక కార్పొరేటర్ అమృతకు, ట్రాఫిక్ పోలీసులకు విషయాన్ని తెలియజేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూశారు. స్థానిక ప్రజలతో కలిసి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# శ్రీ గాయత్రి పాఠశాలకు రాష్ట్రస్థాయి అవార్డు



మర్రిగూడ, ఏప్రిల్ 13, (వుదయం ప్రతినిధి): జల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నందుకు గాను గుర్తింపుగా జలమండలి, మమత విద్యాసంస్థలు మరియు గ్లోబల్ సంస్థ వారు సంయుక్తంగా రాష్ట్రస్థాయి వాటర్ కన్వర్జేషన్ అవార్డు 2024ను మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన శ్రీ గాయత్రి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐతగోని పాండురయ్యకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకొని నీటిని పొదుపు చేయాలని సూచించారు. అదే విధంగా ఇంటికి మూడు మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవ్ ఎర్త్ సంస్థ ప్రతినిధి సురేందర్, చైతన్య రెడ్డి, రాధిక, రామకృష్ణ, వసంత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు సరికాదు...

## టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్



జగిత్యాల ఎప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయో పరిమితి 61 ఏళ్ళు లేదా 33 ఏళ్ళ సంవత్సరాల సర్వీసు నిర్ణయించారని అంటూ ఒకటో తేదీన ఉద్యోగులకు వేతనాలు పెన్షనర్లకు పెన్షన్లు అందడం లేదనే అసత్య ప్రచారాలను తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఖండించారు శనివారం అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు ప్రతి పక్షాలకు చెందిన నేతలు కొందరు సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయడం సరైనది కాదని పేర్కొన్నారు ఇలాంటి ఊహాజనిత ఆసత్య ప్రచారాలు నమ్మవద్దని ఆయన సూచించారు జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్ సహాయ అధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు వెలుముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి ఆశోక్ రావు కే సత్యనారాయణ మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ దిండిగాల విట్టల్ బి శంకర్ హన్మాండ్లు మురళీదర్ తదితరులు పాల్గొన్నారు

# అత్యంత వైభవంగా నాగులమ్మ జాతర...





కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో ఉగాది తర్వాత వచ్చే పంచమికి నాగులమ్మ జాతర మహోత్సవం నిర్వహిస్తారు ఇందులో భాగంగా ప్రతి ఏడాది జరిగే నాగులమ్మ జాతర మహోత్సవంలో భాగంగా శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ క్షేత్రం స్వయంభుగా వెలసిన నాగ క్షేత్రాలలో మరో కాళహస్తిగా పేరుగాంచింది అమ్మవారు భక్తులు కోరిన కోరికలు తీర్చుతూ భక్తుల కొంగు బంగారంగా వెలుగొందుతుంది ఈ గ్రామంలో దాదాపు అందరి పేర్లలో నా అనే అక్షరం ఉండటం గమనార్హం జాతర మహోత్సవంలో భాగంగా ఉదయం నుండి పుణ్యాహవాచనం నవగ్రహ సర్వతోభద్ర మండల రచన శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు రాజిరెడ్డి సింగిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షులు సంఘ భీమ లింగం కోశాధికారి కరిపే తిరుమల్ భాస్కర్ రెడ్డి నర్సారెడ్డి నాగరాజు సాగర్ లక్ష్మీనారాయణ రెడ్డి శ్రీనివాస్ సుధాకర్ నవీన్ రెడ్డి ప్రజలు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజల రక్షణ కోసమే పోలీసులు సిఐ శశిధర్ రెడ్డి గట్రాపల్లి లో కార్డన్ అండ్ సెర్చ్ ఫ్లాగ్ మార్చ్



కాసిపేట ఏప్రిల్ 13 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి గట్రాపల్లి గ్రామంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు గోండు వర్గాల ప్రజలతో మమేకమై గట్రాపల్లి గ్రామం నుండి దేవాపూర్ వరకు ఆర్ఓపి నిర్వహించి రాబోయే ఎన్నికల గురించి చర్చించారు.

ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల రక్షణ కోసమే పోలీసులు ఉన్నారన్నారు. నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ముందస్తు చర్యల్లో భాగంగా శనివారం "సెంట్రల్ రిజర్వు పోలీస్ ఫోర్స్"( CRPF ) కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు అని ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా ఇచ్చారు , గ్రామాల్లో ఎన్నికల దృష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యలో గ్రామాల్లోని ముఖ్యమైన మార్గాల్లో తిరుగుతూ ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు. వారిలో ధైర్యాన్ని నింపే విధంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శక,నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు పాటిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా, నిర్భయముగా ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని, ఎన్నికలను సజావుగా, సాఫీగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు 12 మంది సెంట్రల్ రిజర్వు పోలీస్ ఫోర్స్ సిబ్బంది, 8 మంది సివిల్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు

# బాసర పద్మశాలి సంఘం కార్యవర్గం ఎన్నిక



బాసర, ఏప్రిల్ 13 ( వుదయం ప్రతినిధి) బాసర మండలం లోని పద్మశాలి సంఘం భవనం లో శుక్రవారం పద్మశాలి కార్యవర్గ సంఘం ఎన్నిక జరిగింది. ఇందులో ప్రధానంగా గత సంవత్సరం ఉన్న కార్యవర్గాన్ని కొనసాగిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది

.ఇందులో బాసర పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎమ్మేవార్ లక్ష్మణ్, అధ్యక్షులుగా ఓని స్వామి,ఉపాధ్యక్షులుగా ఓన్నాజీ మహేష్, జువ్వల పెద్ద రాజన్న, మలేగాం విఠల్, చెరుకు చందర్ప్రధాన కార్యదర్శిగా ఏమ్మేవార్ విజయ్ కోశాధికారులుగా మేకల అశోక్, అంకం రమేష్సహ కార్యదర్శులుగా పెండెప్ వార్ లక్ష్మీకాంత్, అల్లె గంగాధర్ప్రచార కార్యదర్శిగా గెంటిల లింబాద్రి మరియు కార్యాలయ కార్యదర్శిగా తాళ్ల సందీప్ ఎంపిక కావడం జరిగింది.

# ఆల్ ఇండియా ఐయన్‌టీయస్ఓ ఎగ్జామ్స్ లో ప్రతిభ కనభర్చిన అరబిందో విద్యార్థులు



వర్ధన్నపేట ఏప్రిల్ 13 ( వుదయం ప్రతినిధి):వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ అరబిందో హై స్కూల్ ఘత కొన్ని సంవత్సరాలనుండి విద్యార్థిని విద్యార్థులకు ఉన్నతమైన విద్యనందిస్తూ వారు ఉన్నత చదువులకు ప్రోత్సహిస్తూ విజయవంతంగా కొనసాగుతుంది. ఘత నవంబర్ నెలలో ఐఎన్టిఎస్ఓ పరీక్షలు నిర్వహించగా ఈ యొక్క పరీక్షలలో ఆల్ ఇండియా స్థాయిలో చాలామంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 7వ తరగతి చదువుతున్న లక్ష్మీ ప్రణతి 4వ తరగతి చదువుతున్న అక్షయ్ ఖన్నా, 9వ తరగతి చదువుతున్న విహారికలు ఆల్ ఇండియా స్థాయిలో 2వ స్థానాన్ని కైవసం చేసుకోగా గర్వించిన స్కూల్ యాజమాన్యం వారు కనబరిచిన ప్రతిభకు కానుకగా స్మార్ట్ వాచ్ ని గట్టిగా ఇచ్చారు. అదేవిధంగా 3వ తరగతి చదువుతున్న అన్విత, 6వ తరగతి చదువుతున్న రేవంత్ ఆల్ ఇండియా స్థాయిలో 5వ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు స్కూల్ డీన్ తెలిపారు. అంతేకాకుండా 65 మంది విద్యార్థిని విద్యార్థులు స్వర్ణ పథకాలను గెలుచుకోవడమే కాక 100మందికి పైగా విద్యార్థులు చక్కని ఫలితాలని సాధించారు. ఇంకా చక్కటి ఆల్ ఇండియా ర్యాంకు సంపాదించిన విద్యార్థిని విద్యార్థులను స్కూల్ డీన్ ప్రిన్సిపల్ దిలీప్ సింగ్ అభినందించి వారికి బహుమతి తో పాటు ప్రశంస పత్రాన్ని అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి. అకాడమిక్ కోఆర్డినేటర్ మహేష్, అకాడమిక్ డీన్ వీరన్న,ప్రైమరీ ఇంచార్జ్ అనిత,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నాగులమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు





కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం నాగుల పేట గ్రామంలో శనివారం నిర్వహించిన నాగులమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు శాలువా కప్పి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాన్ని అందించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాల వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగాపండి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆ అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కిసాన్ సెల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు నాగులపేట గ్రామ నాయకులు నాగులమ్మ దేవాలయ కమిటీ సభ్యులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా రైతులకు నీరు అందించాలి



హైదరాబాద్, ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలిస్థానిక ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీరు వెంటనే అందించి రైతులను ఆదుకోవాలని స్థానిక ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పంటలు వేసుకుంటే చేతికి అందే సమయంలో పంటపొలాలకు నీళ్లు లేక ఎండిపోతున్నాయని వాపోయారు. వరి, మొక్కజొన్న పంటలకు ఇంకా రెండు, మూడు సార్లు నీళ్లు అందిస్తే పంటలు చేతికి వస్తాయని అన్నారు. కాబట్టి ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే కొన్ని చోట్ల వరి, మొక్కజొన్న పంటలు నీళ్లు అందక ఎండిపోయాయని, వెంటనే ఎండిపోయిన పంటలను సందర్శించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రులు ,స్థానిక ఎమ్మెల్యే వెంటనే చొరవ తీసుకొని ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలని అన్నారు.ఎండిపోయిన పంటలపై సమగ్ర విచారణ జరిపి రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి కోరారు.

# నలంద స్కూల్ ను సందర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, ఏప్రిల్ 13,( వుదయం ప్రతినిధి):: ఖమ్మం నగరంలోని యుపీహెచ్ కాలనీలో ఉన్న నలంద స్కూల్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సందర్శించారు. మంత్రి తుమ్మలకు స్కూల్ కరస్పాండెంట్ కుడారపు సూరిబాబు-ఉషా మాధురి, దంపతులు, కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ తన గెలుపులో తన వంతు పాత్ర పోషించినందుకు సూరిబాబును అభినందించారు. ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దారని ఆకాంక్షించారు. అనంతరం

నలంద స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్పాహార విందులో అల్పాహారం సేవించారు. కార్యక్రమంలో మంత్రి తుమ్మల వెంట ఫేమా కన్వీనర్, ప్రముఖ విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలీదు జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పాఠశాల యాజమాన్య సభ్యులు అశోక్ రెడ్డి, శశిధర్ రెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# టెక్ట్స్ బుక్ ఆన్ క్లినికల్ రీసెర్చ్ పుస్తకాన్ని ఆవిష్కరించిన సూపరిండెంట్ చంద్రశేఖర్

హనుమకొండ, ఏప్రిల్ 13(వుదయం ప్రతినిది) : హనుమకొండ నగరంలోని ప్రముఖ వాగ్దేవి విద్యా సంస్థలలోని వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో పనిచేయుచున్న డాక్టర్ బి ఎస్ శరవణభవ, డాక్టర్ ఈ వెంకటేశ్వర్లు చే రచించబడిన టెక్ట్స్ బుక్ ఆన్ క్లినికల్ రీసెర్చ్ అనే పుస్తకాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ సూపరిండెంట్ వి. చంద్రశేఖర్, అతిథులుగా ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యం భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, శ్రీదేవి, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సి మమతా రెడ్డి, ప్రముఖ న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ మానస సౌమ్య, ప్రొఫెసర్ గాద సమ్మయ్య డీన్ యుసిపిఎస్సి కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వై నరసింహారెడ్డి, వాగ్దేవి విద్యాసంస్థల అధినేత డాక్టర్ చందుపట్ల దేవేందర్ రెడ్డి, డాక్టర్ సిహెచ్ వాహినీ దేవి, అకాడమిక్ డైరెక్టర్ వాగ్దేవి కళాశాలలు ప్రిన్సిపల్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి పుస్తకావిష్కరణలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా ప్రెసిడెంట్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి అతిథులు అందరిచే జ్యోతి ప్రజ్వలన గావించి, అతిథులతో పుస్తకాన్ని ఆవిష్కరింప చేసినారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి విచ్చేసిన డాక్టర్ వి చంద్రశేఖర్ మాట్లాడుతూ పుస్తకం వ్రాయడము అనేది చాలా కష్టంతో, జ్ఞానంతో కూడుకున్నదని అది కొందరికే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. డాక్టర్ బి ఎస్ శరవణ భవ, డాక్టర్ ఈ వెంకటేశ్వర్లు రచించిన టెక్ట్స్ బుక్ ఆన్ క్లినికల్ రీసెర్చ్ పుస్తకం మెడికల్, ఫార్మసీ ఇంకా ఎన్నో రంగాల వారికి ఉపయోగకరంగా ఉన్నదని దీనివల్ల వచ్చిన జ్ఞానాన్ని విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజలకు ఉపయోగపడే రీతిలో ఉపయోగించుకోవాలని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మమతారెడ్డి, డాక్టర్ మానస సౌమ్య, డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యం, భద్రకాళి శేషు, శ్రీదేవి , ప్రొఫెసర్ వాసుదేవ మూర్తి, ప్రొఫెసర్ జె వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ శరవణ భవను వెంకటేశ్వర్లు ను అభినందించారు. వరంగల్ ప్రముఖ ఫార్మసీ కళాశాలల ప్రధానాచార్యులు డాక్టర్ శ్రీధర్ బాబు, డాక్టర్ ఎన్ రఘునందన్, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ కమల్ యాదవ్, డాక్టర్ బొమ్మ రమేష్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ బాబురావు, డాక్టర్ ఎ శేషాచలం ప్రిన్సిపల్ వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, డాక్టర్ సంపత్ రెడ్డి ప్రిన్సిపల్ వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ, మరియు హెచ్ఓడీలు డాక్టర్ వైస్




శ్రవణ్ కుమార్, డాక్టర్ రెడ్డి సునీల్, డాక్టర్ జి హేమలత, డాక్టర్ డి కుమార్ స్వామి, డాక్టర్ పి గిరిజ, డాక్టర్ లక్ష్మీ కళ్యాణి, డాక్టర్ మహేష్, డాక్టర్ ఏ. మకరంద, వి రశ్మిత, రాగిణి, శ్రీలేఖ, టి రజని, కే శరణ్య, భవాని, ఎం. మాధవి, ఎం.శృతి, సుమలత, విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని శరవణభవను, ఈ వెంకటేశ్వర్లను అభినందించినారు.

ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం డాక్టర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వాహిని దేవి శరవణ భవను వెంకటేశ్వర్లను అభినందిస్తూ ఇంకా ఎన్నో ఇలాంటివి సాధించాలని ప్రశంసించినారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్స్ ను ఆకస్మికంగా పరిశీలించిన అదనపు కలెక్టర్



మెదక్, ( 2024 ఏప్రిల్ 13 వుదయం ప్రతినిధి ) : వాతావరణ సమతుల్యతతో వర్షాభావ పరిస్థితి నేపధ్యంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని రక్షణ చర్యలు చేపట్టాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రవాణా చేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. శనివారం రోజున అదనపు కలెక్టర్ రెవిన్యూ నార్సింగ్ పి.ఎ.సి.ఎస్, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రామాయంపేట మండలం కోనాపూర్ సాయి గీత, నాగేంద్ర రైస్ మిల్స్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై నిర్వాహకులకు తగు ఆదేశాలు జారీ చేస్తూ వాతావరణ సమతుల్యత ఆకాల వర్షాలతో రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి తీసుకువస్తారని కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రవాణా చేయాలని నిల్వ ఉన్న ధాన్యానికి టార్పలిన్స్ తో రక్షణ కల్పించాలని, అకాల వర్షాలతో ధాన్యం తడవకూడదని చెప్పారు

కొనుగోలు కేంద్రం నిర్వాహకులు నిబంధనలకు లోబడి నడుచుకోవాలని లేని పక్షంలో వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలు ముందుగానే ఏర్పాటు చేయడం పై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అనంతరం రైస్ మిల్స్ ను పరిశీలించి సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలని మిల్లర్స్ వారికి ఇచ్చిన టార్గెట్ కనుగుణంగా బియ్యం లోడ్ చేసినవి రవాణా చేయాలని , రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, రైస్ మిల్లర్స్ యజమాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## నాగులమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి



కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో శనివారం జరిగిన నాగులమ్మ జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమంలో బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జగిత్యాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాజీ మార్క్ పెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి కోరుట్ల మండల జిల్లా పరిషత్ సభ్యురాలు దారిశెట్టి లావణ్య రాజేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి నారాయణరెడ్డి కోఆప్షన్ సభ్యులు ఖయ్యూం నాయకులు భాస్కర్ రెడ్డి నర్సారెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు నాగులమ్మ దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## వర్ధన్నపేట నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో ఎర్రబెల్లి



పర్వతగిరి ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి):వర్ధన్నపేట నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం పర్వతగిరి లోని ఎర్రబెల్లి దయాకర్ రావు నివాసం లో ఏర్పాటు చేసిన పర్వతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాబోయే ఎంపి ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేసి విజయం సాధించే విధంగా కృషి చేయాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగాఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పార్టీకి మండల,గ్రామ కమిటీలే సుప్రీమ్ ఇతర పార్టీలు తెరాస పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయి. కార్యకర్తలు వాటిని తిప్పికొట్టాలె... కార్యకర్తలు అందరూ కలిసి ఉండాలి. ప్రజల్లో మార్పు వస్తుంది మోసపోయాం అని వాళ్ళు తెలుసుకున్నారు రాబోయే ఎంపీ ఎలక్షన్స్ లో ఇ మార్పు కనపడుతుంది.మన తెరాస పార్టీని చూస్తే ఇతరపార్టీల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గతంలో కేసీఆర్ నాయకత్వంలో రాష్టం సుభిక్షంగా ఉంది.రాష్టం అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం మీద సిఎం రేవంత్ రెడ్డి బురద చల్లాలని చూస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలను,రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో తెలుస్తదని ఎవరి సత్తా ఏంటో కార్యకర్తలు సమన్వయంతో కలిసికట్టుగా ఉండాలి ఎర్రబెల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండల ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ మండల, గ్రామ కమిటీ నాయకులు తాజా మాజీ సర్పంచులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, యువజన సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెలిపించండి! అభివృద్ధి చేస్తా!

**కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్..**



వెంకటాపురం ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి )ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం వెంకటాపురం పిఎసిఎస్ చైర్మన్ చిడెం.మోహన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక.బలరాం నాయక్,రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పొదెం.వీరయ్య,ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఎమ్మెల్సీ బాలసాని.లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ..బలరాం నాయక్ ఎంపీగా,కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు వెనుకబడిన ఈ ఏజెన్సీ ప్రాంతానికి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బలరాం నాయక్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్,సీనియర్ నాయకులు చింతిర్యాల. రవికుమార్,వెంకటాపురం జడ్పిటిసి పాయం. రమణ,మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్,జిల్లా నాయకులు మన్యం.సునీల్ బాబు,బాలసాని.వేణు,బ్లాక్ అధ్యక్షులు చిడెం.శివ, మద్దుకూరి.ప్రసాద్,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కనీస మద్దతు ధర కల్పించాలి. తక్కువ ధరకు ధాన్యం కొంటే చర్యలు తీసుకుంటాం. కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, ఏప్రిల్13(వుదయం ప్రతినిధి):రైతులను ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా నిర్వాహకులు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కచ్చితంగా ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని సూచించారు. శనివారం కొత్తపల్లి మండలం మల్కాపూర్, బద్దిపెల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కేంద్రాలకు వచ్చింది.. ఆయా సెంటర్ల పరిధిలో ఎంత మంది రైతులు ఉన్నారు.. ఇంకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రానుంది.. అన్ని సౌకర్యాలు కల్పించారా.. అని అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. సరైన తేమశాతం వచ్చేలా ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తేమ శాతం పేరిట ధాన్యానికి ఎలాంటి కోత విధించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లర్లు సైతం ధాన్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా రైతులు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అధికారులు హమాలీలు, రైతుల కోసం తాగునీరు, విశ్రాంతి తీసుకునేందుకు నీడ వసతి కల్పించాలని పేర్కొన్నారు. ఒకవేళ వర్షం కురిస్తే ధాన్యం తడవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలతో పాటు రైస్ మిల్లర్లకు నాణ్యమైన గన్నీ బాగులు అందించాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఆయా సెంటర్ల ఇన్చార్జులు, మిల్లర్లు ధాన్యాన్ని తక్కువ ధరకు కొనవద్దని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ రైతులకు అండగా నిలవాలని సూచించారు. ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగిన తగిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. మల్కాపూర్ లో కొనుగోలు కేంద్రం వద్ద విశ్రాంతి తీసుకునేందుకు షెడ్డు నిర్మించాలని జిల్లా కలెక్టర్ కు రైతులు వినతి పత్రం అందజేశారు. ప్యాడీ క్లీనర్, తాగునీటి వసతి, షెడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ సురేందర్, ఆర్ఐ అరుణ్, పలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల్ సిఫార్సులను అమలు చేయాల్సిందే

*లేదంటే ఎన్నికల్లో బీసీల ఆగ్రానికి గురికాక తప్పదు*


*మండల్ వర్దంతి సభలో జాజుల శ్రీనివాస్ గౌడ్*



హైదరాబాద్,ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి): బీసీల సమస్త సమగ్ర అభివృద్ధి కోసం తీసుకువచ్చిన మండల సిఫార్సులను గత 32 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయకుండా తొక్కి పెట్టిందని, ఇకనైనా అమలు చేయకుంటే ప్రస్తుతం జరిగే లోక్సభ ఎన్నికల్లో బీసీల ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా బారి మూల్యం చెల్లించక తప్పదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. శనివారం హైదరాబాదులోని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో, బీసీ రిజర్వేషన్లకు ఆధ్యులు, బీసీలకు ఆరాధ్యులు... అయినటువంటి బిందేశ్వర ప్రసాద్ మండల్ 42వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల ప్రదాత బీహార్ మాజీ ముఖ్యమంత్రి బీపీ మండల్ తన జీవితాంతం బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు నింపడం కోసం కృషి చేశారని, బిపి మండల్ త్యాగం బీసీ సమాజం ఎప్పటికీ మరువబోదని ఆయన అన్నారు. బీసీల సామాజిక స్థితిగతులపై బీపీ మండల్ నేతృత్వంలోని మండల్ కమిషన్ దేశమంతా పర్యటించి సకల బీసీల సమస్యలను మండల్ ఒక నివేదిక తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి అందజేసినప్పటికీ నేటికీ అవి నెరవేర్చకపోవడం చాలా అన్యాయం అన్నారు. బీసీల విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో జనాభా దామషా ప్రకారం రాజ్యాంగబద్ధమైన వాటా దక్కాలని దేశంలో వచ్చినటువంటి మండల్ కమిషన్ సిఫార్సులను గత 32 సంవత్సరాలుగా అమలు చేయకుండా తొక్కి పెట్టారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీలకు విద్య ఉద్యోగాల్లో ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో బీసీల వాటా అమలు చేయడానికి తక్షణమే మండల కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండల్ కమిషన్ సిఫార్సు అమలు చేస్తామని జాతీయ పార్టీలు,అలాగే ప్రాంతీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టంగా పేర్కొనాలని లేకుంటే ఈ లోక్సభ ఎన్నికల్లో బీసీల అగ్రహానికి, రాజకీయ పార్టీలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. బీసీ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ బీపీ మండల్ కు భారతరత్న అవార్డు ప్రకటించాలని వారి విగ్రహాన్ని పార్లమెంట్లో నెలకొల్పాలని జాతీయ ప్రాజెక్టులకు మండల పేరు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మాదేశి రాజేందర్ మహేష్ మీరు మల్లికార్జున గౌడ్ భాస్కర్ వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోల్కంపల్లి యాదగిరి విగ్రహావిష్కరణ..

కొండపాక (కుకునూరు పల్లి)వుదయం:



తెలంగాణ ఉద్యమకారుడు,ప్రజా ప్రతినిధి పోల్కంపల్లి యాదగిరి విగ్రహ ఆవిష్కరణ ఆదివారం ఉదయం 11 గంటలకు కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఆయన వ్యవసాయ క్షేత్రం వద్ద నిర్వహించనున్నట్లు ఆయన కుమారుడు పి.ఎన్.ఆర్ ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి, రఘోత్తం రెడ్డి,ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి,బిఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డి,డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి,జిల్లా గ్రంధాల సంస్థల చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే,డిసిసి ప్రెసిడెంట్ తూముకుంట నర్సారెడ్డి,పలువురు ముఖ్య నాయకులు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరుకానున్నారు .పోల్కంపల్లి యాదగిరి నాటి టిఆర్ఎస్ పార్టీ ఏర్పడిన నాటి నుంచి మొదలుకొని వరుసగా 11 సంవత్సరాల పాటు కుకునూరు పల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా పార్టీకి సేవలు అందించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ పిలుపుమేరకు ఉద్యమాన్ని ఉధృతం చేశారు. 1998లో ఎంపీటీసీగా గెలుపొంది ప్రజల ఆదరణ పొందారు. ఉమ్మడి కొండపాక మండలంలోని అప్పటి టిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక నాయకునిగా,కొండపాక మండల కేసీఆర్ గా పిలవబడుతూ అందరి మన్నలను పొందారు.

## బీజేపీ తోనే అన్ని వర్గాల అభివృద్ధి.

**–బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెర్రబెల్లి.**



లక్షెట్టిపేట ఏప్రిల్ 13 : (వుదయం విలేకరి):బీజేపీ తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది అని మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెర్రబెల్లి అన్నారు. శనివారం మండలంలోని తిమ్మాపూర్, లక్ష్మిపూర్ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెర్రబెల్లి మాట్లాడుతూ........ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచి మోదీని మూడోసారి ప్రధానమంత్రిని చేయాలన్నారు.

అదేవిధంగా పెద్దపల్లి పార్లమెంటు బిజెపి అభ్యర్థిని భారీ మెజార్టీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొప్పు కిషన్ మండల ప్రధాన కార్యదర్శి తోట సంతోష్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు తగరపు గంగన్న, బూత్ అధ్యక్షుడు బోడ కుంటి నర్సయ్య, రమణ, లక్ష్మణ్, మల్లన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుని జయంతిని విజయవంతం చేయాలి.



కోమురం భీమ్ అసిఫాబాద్, ,ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి): పెంచికల్ పేట్ మండలంలోని ఎల్లూర్, కొత్తగూడ అంబేద్కర్, కమిటీ ఆధ్వర్యంలో, భారత రాజ్యాంగ నిర్మాత, డా, బాబాసాహెబ్ అంబేద్కర్, 134, వ జయంతిని, కమిటీ ఆధ్వర్యంలో, ఉదయం 10, గంటలకు జెండా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కావున , అంబేద్కర్ , అభిమానులు, మాత, రామబాయి మహిళ మండలి సభ్యులు, యువకులు, అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అంబేద్కర్ కమిటి సభ్యులు కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## డోర్నకల్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్



మహబూబాబాద్ డోర్నకల్/ ,ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి): డోర్నకల్ రేపు అంబేద్కర్ శత జయంతి ఉత్సవాలు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమితి ఆధ్వర్యంలో భారతరత్న బాబాసాహెబ్ బి ,ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత ఆయన ఎంతో గొప్ప మహనీయుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ జయంతిలో అందరూ పాల్గొనాలని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాము

## టిఆర్ఎస్ నుండి బిజెపిలోకి పెరుగుతున్న వలసలు



వర్ధన్నపేట ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి):పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బిజెపిలోకి వలసలు పర్వం కొనసాగుతోంది. శనివారం వర్ధన్నపేట,పర్వతగిరి మండలం పలు గ్రామంలో భారీ ఎత్తున వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం పురోగమిస్తుందని భావించిన ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారని అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ ఉత్సాహంగా పార్టీలో చేరిన ప్రతి ఒక్క యువకుడికి కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో బి అర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాయబారపు వివేక్,వార్డు సభ్యులు రాయబారపు రమాదేవి, నల్ల రమేష్, నల్ల దేవేందర్,ముద్రబోయిన దురయ్య, నాగరాజు,సరస్వతి, రమ,రజిత, స్వరూప, యశోదా తదితరులు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీను,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్,మాజి మార్కెట్ డైరెక్టర్ యాక%శీ%తం గౌడ్,నాయకులు కొయ్యాడ రాజు,రంగు కుమార్, చిమల బిక్షపతి,ఉప సర్పంచ్ విజయ్,యువ నాయకులు మధు, బూత్ కన్వీనర్లు రఘు వరణ్, అశోక్, శక్తి కేంద్ర ఇన్చార్జి మోహన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి సహాయం అందించిన పోలీసులు





కాసిపేట ఏప్రిల్ 13 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని మల్కేపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయి సర్వం కోల్పోయిన కుడిమేత రాంచందర్ కుటుంబానికి సీఐ శశిధర్ రెడ్డి దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు తమ వంతు సహాయంగా నిత్యావసర సరుకులు 50 కిలోల బియ్యం 5000 నగదు అందజేశారు ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిపోయిన కుటుంబానికి మానవతా దృక్పథంతో సహకారం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు

# అగ్నివల్ల అజాగ్రత్త పనికిరాదు పేట డిఎస్పి లింగయ్య

నారాయణపేట టౌన్ ఏప్రిల్ 13( వుదయం ప్రతినిధి) అగ్ని వల్ల అజాగ్రత్త పనికి రాదని నారాయణపేట డిఎస్పి ఎన్. లింగయ్య అన్నారు. డీఎస్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ స్పందన అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్ ను డిఎస్పీ ఎన్ లింగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబాయి డాక్ యార్డ్ లో ఒక నౌకకు అగ్నిప్రమాదం సంభవించి విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక దళ సిబంది స్మారకర్థం ఏప్రిల్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి జోహార్లు అర్పించడం వారి ఆత్మ శాంతికి ప్రార్థించడం అగ్ని




ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు గురించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. అగ్ని మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుందనే మాట నిజమే దానిని ఉపయోగించడంలో మనము ఏమాత్రం పొరపాటు చేసిన అమరపాటు ప్రదర్శించిన అది మనకు ఎంతో ప్రమాదం కలుగజేస్తున్నది అనేది అక్షర సత్యం అని అన్నారు. ఒక చిన్న నిప్పురవ్వను మనం ఆలక్ష్యం చేసిన అది మనకు అతి ఘోరమైన నష్టం కలిగించవచ్చు ప్రాణా నష్టం, ఆస్తి నష్టం కలిగించవచ్చును అని సూచించారు. అగ్ని వల్ల అజాగ్రత్త పనికిరాదని డీఎస్పీ కోరారు. అగ్ని నివారణ చర్యలు చేపడదాం దేశ సంపదను కాపాడుదామని డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఓ మల్లికార్జున్, అగ్నిమాపక సిబ్బంది వాయిద్దీన్, కాజా పాషా, సలావుద్దీన్, రాఘవేందర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బిపి మండల్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## ఘనంగా బీపీ మండల్ వర్ధంతి వేడుకలు



ఎండపల్లి,(వుదయం విలేకరి) బీసీ ల అభ్యున్నతి కి కృషి చేసిన బీపీ మండల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలుక రాజు యాదవ్ పేర్కొన్నారు. శనివారం బీపీ మండల్ 42 వ వర్ధంతి నీ పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు ఎలుక రాజు యాదవ్ అధ్వర్యంలో సంగ నాయకులు రాజారాంపల్లి గ్రామంలో వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు ర్పించారు. ఆనంతరం గొర్రె కాపర్ల సంక్షేమ సంఘం నాలుగో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అమలవుతున్న బీసీ రిజర్వేషన్లకు మూల పురుషుడు బిపి మండల్ అని, వారి చరిత్రను గత ప్రభుత్వాలు విస్మరించాయని అన్నారు. నేటి యువత వారి సేవలను గుర్తించి వారి ఆశయ సాధనకు కృషి చేయాలనీ అన్నారు. వారి చరిత్ర భావితరాలకు తెలిసే విధంగా ప్రతి మండల కేంద్రంలో బీపీ మండల్ విగ్రహాలని ఏర్పాటు చేస్తామని అన్నారు. బీసీ ల అభ్యున్నతి కి, యాదవుల సంక్షేమానికి కృషి చేసిన నాయకుడిగా , బీసీ రిజర్వేషన్ లకు కృషి చేసిన మహనీయులు మండల్ అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్ల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎలుక రాజు యాదవ్,యాదవ సంఘం రాష్ట్ర నాయకులు ఎలుక భగవాన్ యాదవ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వేల్పుల నాగరాజు రాజారాం పల్లి తాజా మాజీ సర్పంచ్ గెల్లు చంద్రశేఖర్ యాదవ్,యాదవ సంఘం యూత్ అధ్యక్షులు మేకల సంతోష్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్ముల నరేష్,యాదవ సంఘం అధ్యక్షులు మేకల రాయమల్లు, పాత గూడూరు గ్రామ గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కోట శ్రీశైలం యాదవ్, నక్క సత్తన్న సంఘం పెద్దలు దాసరి మల్లయ్య, సంగ ఓదెలు,మేకల కొమురయ్య మేకల ఓదెలు,సురేష్ గాజనవేణి రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి ని కలిసిన యువనాయకుడు అరవింద్..



కామారెడ్డి మద్నూర్ ,ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సౌదగర్ అరవింద్ మరియు తెలంగాణ యూత్ కాంగ్రెస్ జెనరల్ సెక్రెటరీ రామకృష్ణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ అభివృద్ధి పై చర్చించడం జరిగింది.

# సమాజాన్ని నడిపించే శక్తిగాఎదగాలి మహిళలు..

కొండపాక/వుదయం:

ప్రతి మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ఎమర్జింగ్ టెక్నాలజీస్ డైరెక్టర్ శ్రీమతి లంక రమాదేవి అన్నారు. శనివారం నాడు కొండపాక శ్రీ సత్య సాయి ప్రశాంతి నికేతనం మహిళా జూనియర్ కళాశాలను ఆమె సందర్శించారు. ఆమె రాకను పురస్కరించుకుని కళాశాల చైర్పర్సన్ శ్రీమతి పూర్ణిమశంకర్ సాదర స్వాగతం పలికారు. త్వరలో ప్రారంభం కాబోతున్న యూనివర్సిటీ బిల్డింగ్ ఆమె సందర్శించారు. అనంతరం ఆమె విద్యార్థినులతో సమావేశం అయ్యి మాట్లాడుతూ ఎక్కడ మహిళలు గౌరవించబడతారో అక్కడ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. సద్గురు శ్రీ మధుసూదనా సాయి నిర్వహణలో తెలంగాణలో మహిళల జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం,వారికి ఉచితంగా చదువుతోపాటు,వసతి ఏర్పాటు చేయడం,ఆర్థికంగా వారు నిలదొక్కుకునే విధంగా చేస్తున్న ప్రయత్నం ఎంతైనా అభినందనీయమన్నారు.

జూనియర్ కళాశాల స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు కళాశాల ఎదిగేందుకు శ్రీ సద్గురు మధుసూదనా సాయి ముందుకు రావడం అభినందనీయమని,ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు కుటుంబాలకు ఇది గొప్ప వరమని అన్నారు. ప్రస్తుత సమాజంలో అంతరించిపోతున్న సనాతన సంప్రదాయాలను, విలువలతో కూడిన విద్యను,కళాశాలలో అందించడం గొప్ప విషయం అన్నారు. చదువుతోపాటు, వసతి,భద్రత కూడా కల్పించడం



ముదావహమన్నారు. ఆడపిల్లలను మంచిగా చదివించి ,ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని అన్నారు. యువతులు,మహిళలు సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు.

సద్గురు మధుసూదనా సాయి నిర్వహణలో కర్ణాటక,తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో 28 క్యాంపస్లను ఏర్పాటు చేసి, 6వేల మంది విద్యార్థులకు ఉ



చితంగా విద్యను అందించడమే కాకుండా,ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఉచిత మెడికల్ కళాశాలను నిర్వహించడం ఒక్క మధుసూదనా సాయి వారికే చెల్లిందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు తెలియచెప్పేందుకు సద్గురు కృషి ఎందరికో ఆదర్శమన్నారు.

ఈ సందర్భంగా కళాశాల చైర్పర్సన్ శ్రీమతి పూర్ణిమశంకర్ డైరెక్టర్ రమాదేవి ఉచిత రీతిన సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చైర్ పర్సన్ లు రేష్మ, జయశ్రీ, మానస తో పాటు ఇంటెర్న్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి,బీఆర్ఎస్ పార్టీల నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



జన్నారం,ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి) మండలానికి చెందిన బీఆర్ఎస్,బిజెపి పార్టీల నుండి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీఖాన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఉట్నూర్ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని బంగారు తాండ,సోనాపూర్ తండా లకు చెందిన సుమారు 50 మంది బీఆర్ఎస్,బీజేపీ పార్టీల కార్యకర్తలు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు,ఎంపీ అభ్యర్థి సుగుణక్క వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను చూసి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు...

కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను అధికారికంగా ఈనెల 14న ఆర్డీవో కార్యాలయం వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఉదయం 10 గంటలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం సమీకృత జిల్లా కార్యాలయ భవనం ఐడిఓసి సమావేశం మందిరంలో ఉదయం



10 గంటల 30 నిమిషాలకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా తెలిపారు కావున ఇట్టి కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు వివిధ యువజన సంఘాల నేతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# వుదయం ప్రతినిధికి బెదిరింపు కాల్స్..!

**- వాస్తవాలని వెలికితీస్తున్నారనే నెపంతో బంకు యాజమాన్యం బెదిరింపులు**

**- బంకులపై కరువైన అధికారుల పర్యవేక్షణ..!**





మర్రిగూడ, ఏప్రిల్ 13, (వుదయం ప్రతినిధి): మర్రిగూడ మండలంలోని పెట్రోలు బంకుల్లో తప్పనిసరిగా కల్పించాల్సిన ఉచిత గాలి, నీరు, మరుగుదొడ్లు మరియు ఇతర సౌకర్యాలు లేక వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ విషయమై అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతూ ఏప్రిల్ 13, శనివారం రోజున వుదయం దినపత్రిక "పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలేవి" అనే శీర్షికతో కథనం ప్రచురించింది.

**గడువు తీరిన ఫస్ట్ ఎయిడ్ కిట్, మూలకు పడ్డ గాలియంత్రం**

వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడాన్ని జీర్ణించుకోలేని ఓ బంకు యాజమాన్యం వుదయం దినపత్రికపై బురద చల్లే ప్రయత్నం చేసి వాళ్ళే ఆ బురదలో పడ్డారు. తమ బంకులో అన్ని వసతులు ఉన్నాయని, తమ పరువుకు నష్టం కలిగించేలా వుదయం దినపత్రిక వార్తను ప్రచురించిందని, లీగల్ నోటీసులు పంపుతామని వుదయం ప్రతినిధిని బెదిరించే ప్రయత్నం చేసింది. తీరా బంకు వద్ద వసతులను, సౌకర్యాలను పరిశీలించగా వారి డొల్లతనం బయటపడింది. ఉచిత గాలిని అందించాల్సిన యంత్రం మూలన పడి ఉంది. మరుగుదొడ్లను పరిశీలించగా నీటి సరఫరా అందడం లేదు. గడువు తీరిన ప్రాథమిక చికిత్స పెట్టె కంటబడింది. ఎంత పరిమాణంలో సరుకు ఉన్నది చూపే సరుకు నిల్వ పట్టిక అసంపూర్తిగా నింపి ఉంది.

ఇన్ని లోటు పాట్లతో బంకు నడుస్తున్నప్పటికీ, ఆ యాజమాన్యం బుకాయింపులు బెదిరింపులు విస్మయం కలిగిస్తున్నాయి. అసలు సౌకర్యాలు కల్పించకుండా ఇంకెన్ని రోజులు ఇలా పబ్బం గడుపుతారో, ఇంత జరుగుతున్నా అధికార యంత్రాంగం వీరిపై చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో మరిన్ని పూర్తి వివరాలతో రేపటి సంచిక...

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసిన ప్రజలు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13,(వుదయం ప్రతినిధి ),ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. అదే విదంగా వివిధ శుభ కార్యాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

### వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయం

తాండూరు, ,ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి): ఉద్యమకారులకు ఎలాంటి పదవులు ఇవ్వకుండా బిఆర్ఎస్ పార్టీ అన్యాయం చేసిందని బిజెపి నాయకులు వడ్ల నందు అన్నారు. వికారాబాద్ పట్టణంలోని వడ్ల నందు నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అహంకారపూరితంగా బిఆర్ఎస్ పార్టీని నాశనం చేశారని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో బిజెపి విజయం ఖాయమన్నారు.

# నాగులమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో గల నాగులమ్మ దేవాలయంలో శనివారం నిర్వహించిన జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి నారాయణరెడ్డి నాయకులు నర్సారెడ్డి భాస్కర్ రెడ్డి నాగరాజు సాగర్ లక్ష్మీనారాయణ శ్రీనివాస్ సుధాకర్ నవీన్ రెడ్డి బిఆర్ఎస్ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మంచిర్యాల జిల్లా ఫార్మసిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షులు గా కొమరవెల్లి గౌతమ్

జన్నారం,ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి) మండలంలోని ఇందనపల్లి గ్రామానికి చెందిన కొమరవెల్లి గౌతమ్ ను మంచిర్యాల జిల్లా ఫార్మసిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా ఎన్నికైన మంచిర్యాల జిల్లా ఫార్మసిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షుడు గౌతమ్ కుమార్ మాట్లాడుతూ రిజిస్టర్ ఫార్మసిస్టుల సంక్షేమానికి వారి ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కృషి చేస్తానన్నారు. ఫార్మసి చట్టాలు అమలుకు రిజిస్టర్ ఫార్మసిస్టుల హక్కులు వారి ప్రజారోగ్య రక్షణకు తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తనను ఫార్మసిస్టు సంక్షేమ సంఘానికి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# గ్రామాల్లో విచ్చల విడిగా గుడుంబా అమ్మకాలు,

## ఏరులై పారుతున్న పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు.

**తండ రాజు గౌడ్ – బిసి యువజన సంఘం అధ్యక్షుడు వరంగల్**

చెన్నరావుపేట ,ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో విచ్చల విడిగా గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి

ఈ గుడుంబా సేవించడం వల్ల ఎంతో మంది బానిసలుగా మరి కుటుంబ బాధ్యతలు మరిచిపోయి చివరికి మరణాన్ని మీదికి తెచ్చుకొని చచ్చిపోతున్నారు ఇలాఎన్నో మధ్యతరగతి కుటుంబలూ రోడ్డున పడ్డాయి, చాలా మంది మహిళలు తమ భర్తలను కూడా కోల్పోయారు, ఇంటి యజమాని కోల్పోయిన మహిళలు కూలీ నలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు .తమ పిల్లల భవిష్యత్తు ను కూడా చిన్న భిన్నం చేసే ఈ గుడుంబా అమ్మకాలను అదికారులకు ఎ మాత్రం పట్టింపు లేకుండా పోయింది ఇక మహిళలే తమ గ్రామాల్లో గుడుంబా అమ్మకాలను అరికట్టాలని కోరుకుంటున్న. ఇక నైనా అధికారులుకొంచం దృష్టి పెట్టి గుడుంబా స్థావారలనుగుర్తించి మూసివేయాల్సిందిగా కోరుకుంటున్నాం



## గండి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గోవర్ధన్ రెడ్డి



కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మండలం బండలింగాపూర్ గండి హనుమాన్ ఆలయ ఆవరణలో గల రాముని విగ్రహం హనుమాన్ దేవాలయంలో నిజామాబాద్ పార్లమెంటు భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాజీ ఎమ్మెల్సీ వీజీ గంగాధర్ గౌడ్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంతా సురేష్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాన్ని అందించారు ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంటు భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాజీ ఎమ్మెల్సీ వీజీ గంగాధర్ గౌడ్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంతా సురేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి బిజెపి ఇంటింటి ప్రచారం

**– బిజెపి పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య**



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 13( వుదయం ప్రతినిధి): నారాయణపేట పట్టణంలో ఈ నెల 14 నుంచి మూడు రోజుల పాటు బిజెపి పార్లమెంట్ ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు బిజెపి పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఇంటింటి ప్రచారం ప్రారంభం అవుతుందని తెలిపారు. ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ నీ చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని అన్నారు. ఈ ప్రచారంలో జాతీయ,రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు ప్రచారంలో ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేకం

**– ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పులివర్తి వినీల్.**



తిరుపతి జిల్లా, చంద్రగిరి,ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి): పాకాల మండలం, మొగరాల పంచాయతీ, కృష్ణాపురంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం విగ్రహ ప్రతిష్ట, మహా కుంబాభిషేకం మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆ తర్వాత అంకురార్పణం, వాస్తు హోమం, పర్యజ్ఞీకరణ, శిఖరానికి క్షీరాధివాసం, జలాధివాసం, ధాన్యాధివాసం, నవరత్న, ధాతున్యాసాలు చేపట్టారు. శిఖరస్థాపనలో భాగంగా మూర్తిహోమం,మూలమంత్ర హోమాలు, కళాహోమాలు, శాంతి హోమాలు నిర్వహించారు. మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం సంప్రోక్షణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజ కార్యక్రమాలు అనంతరం భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. దర్శనానంతరం పులివర్తి వినీల్ ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి దర్శనానికి మోకాళ్ల మీద వెళ్లిన నాని అభిమాని

**– పులివర్తి నాని విజయం సాధించాలని మొక్కులు.**



తిరుపతిజిల్లా,చంద్రగిరి,ఏప్రిల్13(వుదయం ప్రతినిధి): శ్రీవారి దర్శనానికి మోకాళ్ళ మీద తిరుమలకు పయనమైన తిరుపతి రూరల్ (మం) పాడిపేట పంచాయతీ, శేషాద్రి నగర్, ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ చెందిన శ్రీనివాసులు. అలిపిరి నడక మార్గంలో మోకాళ్ళ మీద కొండకు బయల్దేరిన భక్తుడు చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని భారీ మెజారిటీతో గెలివాలని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విజన్ కలిగిన చంద్ర బాబు నాయుడు తోనే సాధ్యమని మళ్లీ వై సి పి అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారమేనని శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా అలిపిరి వద్దకు పులి వర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ చేరుకుని శ్రీవారి ఆశీస్సులు శ్రీనివాసులకు ఉండాలని అలాగే తన తండ్రి నాని విజయం కోసం మొక్కులు తీర్చుకొనేందు పయనం అయిన శ్రీనివాసులు కు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా దేవత విగ్రహ, నవగ్రహ ప్రతిష్ట కుంభభిషేకం మహోత్సవ...





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13,(వుదయం ప్రతినిధి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ కౌసల్య కాలనీలో ఆలయ కమిటీ చైర్మన్, 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ, శ్రీ దేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర, శివపంచాయత, శ్రీ లలిత పరమేశ్వరి, నవగ్రహ ప్రతిష్ట మహా కుంభభిషేకం మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించారు. 12న ఉదయం హోమపూజలు యాగమండల దేవత హవనములు, సంభారా హోమములు, దిక్షా హోమములు, ప్రధాన దేవత మంత్ర హవనములు, జాలాధివాసము, హారతి, మంత్ర పుష్పము, హోమపూజలు వేదస్వస్తి, వివిధ దేవతామంత్ర అనుష్ఠనాములు, స్థాపిత దేవతమంత్ర హావనములు, క్షీరాధివానము, హారతి, మంత్రాపుష్పము,13న ఉదయం హోమ పూజలు స్థాపిత దేవతామంత్ర పూజలు, వివిధ దేవతమంత్ర అనూష్ఠనములు, చండీ పారాయణము, రుద్రపారాయణములు, మన్యుసుక్తపారాయణములు, ప్రధాన మంత్ర హవనములు, నారాయణాష్టాక్షరి హోవమములు, విష్ణుసుక్త హ్వానములు, సుగందా, ద్రవ్యదివాసము, హారతి, మంత్ర పుష్పము నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర శివ రామాంజనేయ ఆలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ ఆగం పాండు విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు.









## పుస్తెలతాడును దొంగలించిన గుర్తుతెలియని దుండగులు

**– వరస దొంగతనాలతో భయాందోళనకు గురవుతున్న గ్రామ ప్రజలు**

యాదాద్రి భువనగిరి / ఆత్మకూర్ ఎం : ఏప్రిల్ వుదయం ప్రతినిధి : ఆత్మకూరు మండలం లోని శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు బంగారు ఆభరణాలు దొంగలించారు. వివరాలలోకి వెళ్తే.... ఆత్మకూరు మండల పట్టణ కేంద్రం ఓల్డ్ సిటీ మేకపోతుల కొమురయ్య ఇంట్లో కుటుంబ సభ్యులు రాత్రి తమ డాబా ఇంటి పై నిద్రిస్తున్న సమయంలో చైన్ స్నాచర్ ఇంటి యజమాని కొమురయ్య కుమారుడు స్వామి (హెడ్ కానిస్టేబుల్) భార్య నర్మద పై ఉన్న 3 తులాల బంగారు పుస్తెల తాడు మరియు 3తులాల నల్ల పూసల దండ ను ఎత్తుకెళ్లినట్లు బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు.

పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై డి.నాగరాజు తెలిపారు.

## ముధోల్ లో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్



ముధోల్, ఏప్రిల్13 (వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముధోల్ మండల కేంద్రంలో భైంసా ఏఎస్పీ సుభాష్ కాంతిలాల్ పాటిల్ ఆధ్వర్యంలో శనివారం కేంద్ర బలగాలతో కలిసి శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన రహదారి వెంట పోలీసు అధికారులు, సిబ్బంది, సాయుధ పోలీసు సిబ్బందితో కవాతు నిర్వహించారు.
అనంతరం భైంసా ఏఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవడం కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. భయబ్రాంతులకు, ప్రలోభాలకు గురికావద్దన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ సీఐ మల్లేష్ ముధోల్ ఎస్సై సాయికిరణ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంతో మంది అవ్వతాతలకు వాలంటీర్లే బిడ్డలు

**– ఎమ్మెల్యే ఒత్తిళ్లకు తలొగ్గి రాజీనామాలు చెయ్యోద్దు.**
**– టీడీపీ అధికారంలోకి వస్తే రూ.10 వేలు జీతం, గౌరవం దక్కుతుంది.**
**– టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి.**



తిరుపతి జిల్లా,చంద్రగిరి, ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి):ఎంతో మంది అవ్వతాతలకు వాలంటీర్లే బిడ్డలని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శనివారం తిరుపతి రూరల్ మండలం, రఘునాథ్ రిసార్ట్స్ లోని తమ నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవస్థలో చెడు ఎంత ఉంటుందో.. మంచి కూడా అంతే ఉంటుందని ఆమె పేర్కొన్నారు. వాలంటీర్స్ ను రాజీనామా చేయాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబం ఒత్తిళు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కోసం వాలంటీర్లను బలిపశువులు చేస్తున్నారు. కేవలం రెండు నెలలు మాత్రమే వాలంటీర్లు ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఎలక్షన్ కమిషన్ న్యాయస్థానాన్ని కోరింది. రాజీనామాలు చేయించాలి, ఉద్యోగాలు పోగొట్టాలనే ఉద్దేశం మాత్రం కాదని పులివర్తి సుధారెడ్డి స్పష్టం చేశారు. కేవలం వాలంటీర్లు ద్వారా ఓటర్లను బెదిరించో, బుజ్జగించో ఓట్లు వేయించుకోవాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రయత్నిస్తున్నారని అన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్, ఇంజనీరింగ్, బిఎడ్ చదివిన వాళ్లు కూడా కుటుంబానికి తోడుగా ఉండేందుకు రూ.5 వేలకే విధుల్లో చేరారన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు మాటలు విని రాజీనామా చేయవద్దని హితవు పలికారు. రూ.5 వేల జీతమైన అధికార పార్టీలో ఉన్నారు కాబట్టే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచుల కంటే గౌరవం దక్కుతుందన్నారు. వాళ్ల ఒత్తిళ్లకు తలొగ్గి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మరోసారి స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.10 వేల జీతంతో పాటు గౌరవం ఇస్తుందని భరోసా ఇచ్చారు. దయచేసి వాలంటీర్లు రాజీనామాలు చేయవద్దని పులివర్తి కుటుంబం కోరుకుంటుందన్నారు. ఎన్నికల అధికారులు చంద్రగిరికి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 6 వేలు గుర్తించారని తెలిపిన పులివర్తి సుధారెడ్డి వాటన్నింటినీ గంపగుత్తగా తన ఖాతాలో వేసుకోవాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

## సంఘటన స్థలంలో బాధితుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఏసీపీ మధుసూదన్ రెడ్డి

యాదాద్రి భువనగిరి / ఆత్మకూర్ ఎం : ఏప్రిల్ వుదయం ప్రతినిధి : ఆత్మకూరు మండలం లోని శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు బంగారు ఆభరణాలు దొంగలించారు. వివరాలలోకి వెళ్తే.... ఆత్మకూరు మండల పట్టణ కేంద్రం ఓల్డ్ సిటీ మేకపోతుల కొమురయ్య ఇంట్లో కుటుంబ సభ్యులు రాత్రి తమ డాబా ఇంటి పై నిద్రిస్తున్న సమయంలో చైన్ స్నాచర్ ఇంటి యజమాని కొమురయ్య కుమారుడు స్వామి (హెడ్ కానిస్టేబుల్) భార్య నర్మద పై ఉన్న 3 తులాల బంగారు పుస్తెల తాడు మరియు 3తులాల నల్ల పూసల దండ ను ఎత్తుకెళ్లినట్లు బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై



డి.నాగరాజు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం...

**– జీవన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి...**
**– కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**





జగిత్యాల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలో జగిత్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జీవన్ రెడ్డి గెరిపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా కృషి చేయాలని జగిత్యాల అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డి తోనే సాధ్యమని కావున రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు కార్యకర్తలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తనకు ఫోన్ చేస్తే ఎక్కడికి రమ్మన్నా వచ్చి మీ వెంటే ఉంటానని జీవన్ రెడ్డి గెలుపు ప్రతి ఒక్క కార్యకర్త గెలుపని కావున ప్రతి ఒక్కరూ జీవన్ రెడ్డి గెలుపు కోసం సైనికుల్లా పనిచేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నర్సంపేట ప్రభుత్వ దవకాన యందు సదరన్ క్యాంప్ ఏప్రిల్ 15 సోమవారం రోజున

**– డిస్టిక్ సూపర్టెన్టెంట్ డాక్టర్ గోపాల్.**

నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 13: జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, చెన్నారావుపేట,దుగ్గొండి, గీసుగొండ, ఖానాపూర్, నల్లబెల్లి, నర్సంపేట, నెక్కొండ మండలాల వారికి 15-4-2024 సోమవారం రోజున సదరం క్యాంపు ప్రభుత్వ దవాఖాన నర్సంపేట యందు నిర్వహిస్తున్నాము అని డిస్టిక్ సూపర్టెండెంట్ డాక్టర్ గోపాల్ తెలిపారు. 15.04.2024 తేదీ , సిహెచ్సి వర్ధన్నపేట క్యాంప్ క్రింద స్లాట్ బుక్ చేసుకున్న వారు కుడా నర్సంపేట లో హాజరు కావలెనని తెలిపారు. కావున 15-04-2024 తేది నాడు ఓ హెచ్/ లోకో మోటర్ మరియు హియరింగ్ ఇంపర్మెంట్ ( హెచ్ ఐ) సంబంధించిన క్యాంప్ గౌట్ హాస్పిటల్ నర్సంపేట యందు 10.00 గంటలకు , మి సేవ స్లాట్ రశీదు, డాక్టర్ చిట్టిలు , ఎక్స్రే రిపోర్ట్స్ , బీరా టెస్ట్ రిపోర్ట్. ఆధార్ కార్డ్ రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు, ఫోటో తో హాజరు కావలెననీ , సూపర్డెంట్ డిస్టిక్ హెడ్ క్వార్టర్ నర్సంపేట హాస్పటల్ డాక్టర్ గోపాల్ తెలిపారు.

## గోల్డెన్ ఓక్ ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ సంబరాలు.



నర్సంపేట ఉదయం ప్రతినిధి ఏప్రిల్ 13: వరంగల్ శివనగర్ లోని గోల్డెన్ ఓక్ ప్రీస్కూలర్లు తమ జీవితంలో మొదటి మైలురాయిని దాటిన సందర్భంగా, పాఠశాల యాజమాన్య%శీ% యు.కె.జి చిన్నారులకు ఏప్రిల్ 13 వ తేదీన, గ్రాడ్యుయేషన్ డేని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ గంటా రవికుమార్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులందరినీ అభినందించి చిన్నారులకు పట్టాలను అందచేసారు.

ఈ సందర్భంగా గంటా రవి కుమార్ మాట్లాడుతూ పిల్లల అంతర్గత సామర్థ్యాలు వెలికి తీయడంలో మరియు నైపుణ్యాన్ని పెంపొందింప చెయ్యడంలో. రాబోయే విద్యా సంవత్సరంలో పాఠశాలలో ప్రవేశపెట్టబోయే కొత్త విద్యా విధానాల గురించి తల్లిదండ్రుల కు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిప్రైమరీ పిల్లలందరూ సాంస్కృతిక కార్యక్రమాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## కార్యకర్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన డాఎం ఎరానా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 13: అకులతండ నివాసి జక్కుల హరీష్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనత పార్టీ నర్సంపేట నియోజకవర్గ నాయకులు డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.

ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ ఇన్చార్జి గుడిపుడి రాధాకృష్ణ, యువనాయకులు కొంకిస విఘ్నేష్ గౌడ్, కోమండ్ల సప్తగిరి రెడ్డి, అశోక్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల చైతన్యం కోసమే మహనీయుల స్ఫూర్తి దీక్ష



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి) మహనీయుల పవిత్ర మాసం సందర్భంగా మహనీయుల స్ఫూర్తి దీక్ష లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ బాధ్యులు పుట్ట మధూకర్ శనివారం మహాదేవపూర్ మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో బహుజనులకు రాజ్యాధికారం అంతిమ ఆలోచనగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి రోజైన ఏప్రిల్ 11న 16 మంది నాయకులతో మహనీయుల స్ఫూర్తి దీక్ష మేము స్వీకరించడం జరిగిందని,అంబేద్కర్ జయంతి వరకు ఈ దీక్ష కొనసాగుతుందని అన్నారు.మహనీయుల ఆశయాలు,ఆకాంక్షలు ఈ నియోజకవర్గంలోని అట్టడుగువర్గాలైన ఎస్టీ, ఎస్సీ,బీసీ,మైనార్టీ వర్గాల వారికి అర్థం చేయించడానికి గత ఎనిమిది ఏండ్లు గా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.ఈ దీక్ష స్వీకరించిన వారందరికీ మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు తో పాటు మా నాయకులు అందరూ కలిసి భోజనాలు ఏర్పాటు చేశారని,అండగా ఉంటామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ దేశంలోని ప్రతి ఒక్కరికీ చదువు ఉండాలని,చదువు ద్వారానే జ్ఞానం వస్తుందని,చదువు చెప్పించడానికి పూలే కృషి చేస్తే,ఆనాటి బ్రాహ్మణులు పూలే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులతో చంపించే ప్రయత్నం చేశారని అన్నారు.బాబాసాహెబ్ బీ ఆర్ అంబేద్కర్ కు రాజ్యాంగ రచన చేయడానికి అవకాశాలు లేకుండా చేయడానికి,పార్లమెంట్ సభ్యులు కాకుండా ఓడించడానికి బ్రాహ్మణ కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేశారని అన్నారు.అణగారిన వర్గాలు బాగుపడాలని ఆకాంక్షించిన పూలే అంబేద్కర్ ను బ్రాహ్మణ కాంగ్రెస్ నాయకులు అవమానపరచారని,అదే ఆనవాయితీ ఈ నియోజకవర్గంలో కొనసాగుతుందని అన్నారు.ఈ నియోజకవర్గంలో 50 సంవత్సరాలుగా సంఖ్యాపరంగా మెజార్టీ వర్గాలను ఏ మాత్రం అభివృధి చేయకుండా ఒకే కుటుంబం పరిపాలిస్తుందని అన్నారు.మహనీయుల కార్యక్రమాలు నేను ఎమ్మెల్యే అయ్యాక 2016 నుండి మొదలు పెట్టమని, మహనీయులను అర్థం కానీయకుండా ఉంచడానికి ప్రయత్నం చేస్తూ 2018 లో కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు.ఎన్నికల్లో ఓడిపోయినప్పటికి మహనీయులను అర్థం చేయించడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నానని,ఐనా 100 కోట్లు ఖర్చు పెట్టి అదే కుటుంభం మళ్లీ అధికారంలోకి వచ్చిందని అన్నారు.ఈ ప్రాంతాన్ని అభివృధి చేయకుండా ఒకే కుటుంభం అధికారంలోకి వస్తుందని,76 సంవత్సరాల స్వాతంత్ర్యం వృధా అయినట్లు ఆవేదన చెందారు.మహనీయులను అర్థం చేయించడానికి సమాజాన్ని మేల్కొల్పడానికి ప్రయత్నం చేస్తుంటే ఈ మట్టిలో పుట్టిన నా లాంటి వాళ్లను నా వర్గాలతో అంతం చేయడానికి కుట్రలు మొదలైనాయని అన్నారు.ఈ కుట్రలు కుతంత్రాలు అంతం చేయడానికి మహనీయుల చరిత్రలు ఒక్కటే మార్గమని,అట్టడుగు వర్గాల్లో చైతన్యం తీసుకురావాలనే మా ఆలోచన అన్నారు. బీపీ మండల్ లాంటి మహనీయుడు బీసీ రిజర్వేషన్ గురించి కృషి చేస్తే,అతన్ని కూడా ఎదుగకుండా అడ్డుకున్నారని అన్నారు.మహనీయులను అర్థం చేయించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టామని,మంథని లో మహనీయుల విగ్రహాలు నెలకొల్పి చరిత్ర తెలిపే ప్రయత్నం చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావు,తగరం శంకర్ లాల్,సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్,లింగాల రామయ్య, అలీం ఖాన్,నియోజవర్గంలోని సీనియర్ నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపూర్ లో శ్రీపాదరావు కు ఘనంగా నివాళులు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి)
మహాదేవపూర్ మండలంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ సభాపతి దుదిల్ల శ్రీపాదరావు వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఘనంగా నివాళులర్పించారు మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు మరోవైపు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఉప అధ్యక్షులు మంచినీళ్ళ దుర్గయ్య ఆధ్వర్యంలో అన్నారం గ్రామంలోని అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీపాద రావు స్మారక స్తూపం వద్ద ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ హోదాలో శ్రీపాద రావు కార్లో తన నియోజకవర్గానికి వచ్చినప్పుడు రోడ్డు వెంట ఏ ఊరు వద్ద,ఏ స్టేజి వద్ద ఎక్కడ చిన్న గుంపు కనిపించిన అక్కడ తప్పక తన వాహనం ఆపి తన పార్టీ వారైనా,పర పార్టీ వారైనా కానీ తన నియోజకవర్గ ప్రజాలయితే చాలు,పేరు పెట్టి పిలిచి మందలించి అతని సంబంధికుల మంచి చెడులను స్వయంగా అడిగి తెలుసుకునేవారు కొనియాడారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, ఎంపీపీ రాణి బాయ్ జడ్పీటీసీ గుడాల అరుణ, నాయకులు వామనరావు, వరప్రసాద్, రామారావు, కోట సమ్మయ్య,పర్శవేణి నగేష్ యాదవ్ రత్న ప్రభాకర్, బండం గణపతి రెడ్డి లక్ష్మారెడ్డి అట్టకపురాం స్వామి ఉడత తిరుపతి,పనెం రాజబాబు నగునూరి స్వామి గౌడ్ బోగిరి పోచయ్య బెల్లంపల్లి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం...

## గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి...

## బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి



జగిత్యాల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) రాయికల్ పట్టణ లక్ష్మీ గార్డెన్లో శనివారం జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాజీ మార్కెట్ చైర్మన్ లోకబాపురెడ్డి మాజీ ఎమ్మెల్సీ జీవీ గౌడ్ లు హాజరయ్యారు ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ అసలైన కాంగ్రెస్ పార్టీ కాదని తెలుగుదేశం కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు తాను కూడా ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తననేనని అన్నారు నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా తనను గెలిపిస్తే గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణం ఉండేలా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు పసుపును ఏకధాటిగా 12 సార్లు పండిస్తే రైతులకు గిట్టుబాటు అవుతుందని ఈ విషయం కూడా ప్రస్తుత ఎంపీకి తెలియకపోవడం చాలా ఆశ్చర్యకరమన్నారు ఎంపీ ధర్మపురి అరవింద్ ఐదు సంవత్సరాల పార్లమెంటు అభ్యర్థిగా పార్లమెంటు నియోజకవర్గంలో అభివృద్ధి చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేశాడని ఆరోపించారు కేంద్రంలో నరేంద్ర మోడీ గెలుపొందిన ఇక్కడ బిజెపి అభ్యర్థి గెలవకుండా ఏమి కాదని తనను గెలిపిస్తే అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు తనను ఎంపీగా గెలిపిస్తే ప్రజలకు కార్యకర్తలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు రాజకీయాల్లో తనకున్న అనుభవాన్ని ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి మాజీ ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తనను పార్లమెంటు అభ్యర్థిగా ఎంపిక చేయడం జరిగిందని గెలిస్తే కేంద్రంలో మానవ హక్కుల సాధన కోసం ప్రశ్నిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు జడ్పిటిసి అశ్విని జాదవ్ మండల పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుతరావు టాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి దిటి రాజారెడ్డి రాజలింగం మండల పరిషత్ ఉపాధ్యక్షులు మహేశ్వరరావు కౌన్సిలర్లు మహేందర్ లతికా అనిల్ తురగా శ్రీధర్ రెడ్డి మహేష్ గౌడ్ మ్యాకల కాంతారావు శ్రీరాముల సువర్ణ అన్వారి బేగం హుస్సేన్ కో ఆప్షన్ సోహెల్ వనిత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారెడ్డి రాణి సాయికుమార్ ఉదయశ్రీ లింగాగౌడ్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు స్పందన కోఆప్షన్ సభ్యులు మండల పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఎంపిటిసిల పోరం అధ్యక్షులు నాగరాజు ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు మోర రామ్మూర్తి మండల ఉపాధ్యక్షులు కిషన్ రావు మైనార్టీ సెల్ చాంద్ పాషా పలువురు కౌన్సిలర్లు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నేను రాజకీయ నాయకుడినే స్వచ్ఛమైన రాజకీయం చేస్తా

## మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి) నేను రాజకీయ నాయకున్ని తప్పకుండా స్వచ్ఛమైన కళమశం లేని రాజకీయం చేస్తా అని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు శనివారం మంథని బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవ సంఘం, పట్టణ బ్రాహ్మణ బంధువులు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు ఘనంగా సన్మానించారు.అనంతరం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ నేను ఒక రాజకీయ నాయకుడిని, రాజకీయాల్లో ఉన్నానని, మంచి పనుల కోసం తప్పకుండా రాజకీయం చేస్తానని అన్నారు. తన తండ్రి మృతి చెందిన నాటి నుంచి నేటి వరకు 25 సంవత్సరాల కాలంగా మాకు మా కుటుంబానికి అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.నాపై,నా కుటుంబం పై ఎన్ని రకాల దూషణలు చేసిన ప్రజాసేవలో అలాంటివి పడాల్సి వస్తుందని వాపోయారు. తాను మర్డర్లు చేయడానికో ఇతరులను కొట్టడానికో నా శక్తిని ఉపయోగించలేదని తెలిపారు.నాకు ఓటు వెయ్యని వారు భయపడాల్సిన అవసరం లేదని సూచించారు. నేను ఒక టీచర్ ను కాదు, ఫిలాసఫర్ ను కాదు, రాజకీయ నాయకున్ని తప్పకుండా రాజకీయాలు చేస్తా అని తెలిపారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో తనతో పాటు కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురిచేసిందని తెలిపారు.చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, ప్రతి ఒక్కరం చట్టం పరిధిలో ముందుకు పోవాలని సూచించారు. మంథని నియోజకవర్గ నుంచి ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందానని, నేటికీ మా తండ్రి అడుగుజాడల్లో నడవలేకపోతున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలకు మా తండ్రి ప్రేమ, వాత్సల్యాన్ని పంచారని, అలా మా తండ్రి అడుగుజాడల్లో నడవడానికిప్రయత్నిస్తున్నానని అన్నారు. పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం తనతో పాటు తన కార్యకర్తలపై అనేక కేసులను పెట్టిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని ఎద్దేవా చేశారు. కానీ ఈ రాష్ట్ర ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని కాంగ్రెస్ పార్టీని ఆదరించారని అన్నారు. ఈ ప్రాంతం మంథని ముద్దుబిడ్డగా మంత్రి పదవిని చేపట్టానని తెలిపారు.టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణ సామాజిక వర్గానికి ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీలో తనకు మంత్రి పదవి దక్కిందని తెలిపారు.నేను చెప్పే మనిషిని కాదని, పనులను చేసి చూపించే మనిషినని ఆయన అన్నారు. తాను చిన్నప్పటి నుంచి అధికారంను చూస్తున్నానని, మంథని ప్రజల ఆశీర్వాదం తో, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశంతో రాష్ట్రంలో మంచి నాయకునిగా ఉంటూ ప్రజాసేవలో తరిస్తానని అన్నారు.ఎల్లప్పుడూ మీ ఆశీర్వాదం ఉండాలని రాజకీయంగా నాపై ఎంతో మంది బురద చల్లుతారని, దాని ఎదుర్కోవడం నా బాధ్యత అని అన్నారు.మంథని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడం కోసం తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అతి క్లిష్టంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లడానికి నాతో పాటు సహచర మంత్రులంతా కలిసి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంలో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. నీటి కోసం అనేక ప్రయత్నాలను చేస్తున్నాం. శ్రీ పాద ఎల్లంపల్లి నుంచి మంత్రి ముత్తారంకు రెండు టీఎంసీల నీటిని, రాబోయే కాలంలో పత్తిపాక రిజర్వాయర్ ఏర్పాటు చేసుకుంటే, మంథని పెద్దపల్లి ప్రాంతానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఐదు సంవత్సరాల కాలంలో పత్తిపాక రిజర్వాయర్ ను భగవంతుని ఆశీస్సులతో కడతామని తెలిపారు.నేను ప్రభుత్వంలో ఉన్నాను, ఎవరికైనా చెడు చేయాలంటే నిమిషం పట్టదు, అది నా ధర్మం కాదని తెలిపారు. చిన్ననాటి నుంచి అధికారంలోనే ఉన్నాం. కొంతమందికి జీవితాంతం అధికారం ఉంటుందని ఆలోచనలు చేస్తారు. అధికారం ఉంటే పదిమందికి మేలు చేయాలని సూచించారు. అధికారం అందరికీ రాదు కొంతమందికి లభిస్తుంది. మంథని సరస్వతి కేంద్రం. ఈ ప్రాంత ముద్దుబిడ్డగా మంచి పేరు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తాను. మంథని ప్రజల ఆశీర్వాదముతో ఈ రాష్ట్రానికి 40 వేల కోట్ల పెట్టుబడులను తీసుక రాగలిగామని అన్నారు.చట్టాన్ని నమ్ముకుని చట్టం పరిధిలో తప్పకుండా రాజకీయం చేస్తానని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# వధూవరులను ఎంపిక అగ్రగామి "ఆదర్శ" మ్యాట్రిమోని


హైదరాబాద్ ఏప్రిల్ 13 : మనకు నచ్చిన వధూవరులను ఎంపిక చేసి వివాహ సంబంధాలను కుదర్చడంలో తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్లో గల ఆదర్శ మ్యాట్రిమోని అగ్రగామి సంస్థగా నిలిచింది. దీని వెనుక ఒక వ్యక్తి కృషి వుంది. అతనే వంగాల బాలరాజ్ గౌడ్. ఆంధ్రజ్యోతి, ఈనాడు పత్రికలలో పని చేసిన వంగాల "ఆదర్శవాణి" "ఆదర్శ కిరణం" అనే బి.సి. పత్రికలను గత 15 సంవత్సరాలుగా నిరాటంకంగా నడుపుతున్నారు. ఆదర్శ మ్యాట్రిమోనిని 1993లో హిమాయత్నగర్ వీధి నెం. 8లో గల గౌడ హాస్టల్ ప్రాంగణంలో ప్రారంభించి, గత 31 సంవత్సరాలకు పైగా విజయవంతంగా నడిపిస్తూ ఇప్పటివరకు 1700 జంటలను ఏకం చేసి వివాహాలు జరిపించారు. గౌడ కులానికే కాకుండా బి.సి. కులాలు, కులాంతర వివాహాలు అత్యధికంగా సెటిల్ చేస్తూ ముఖ్యంగా స్వదేశీ పెళ్ళి సంబంధాలే కాకుండా ముఖ్యంగా యు.ఎస్.ఏ., కెనడా, యూరప్, ఆస్ట్రేలియా మరియు ఇతర విదేశీ పెళ్ళి సంబంధాలు, అన్ని రకముల వీసా హోల్డర్స్, గ్రీన్ కార్డ్ హోల్డర్స్, మరియు పర్మనెంట్ రెసిడెన్స్, సిటిజన్స్ సంబంధాలు ఈ మధ్యన ఎక్కువగా సెటిల్ చేస్తూ పేరు సంపాదిస్తున్నారు. విదేశీ పెళ్ళి సంబంధాలు, కులాంతర వివాహాలు సెటిల్ చేయటంలో నేడు మార్కెట్లోగల మ్యాట్రిమోని బ్యూరోలలో వీరిదే పైచేయి. అనుభవజ్ఞులైన మహిళా మేనేజర్స్ కూడా వీరి బ్యూరోలో కలరు.బేగంపేటలోని టూరిజం ప్లాజాలో కూడా నూతన కార్యాలయాన్ని ప్రారంభించటానికి సన్నాహాలు చేస్తున్నారు. తెలంగాణ మ్యారేజీ బ్యూరోల సంఘానికి చైర్మన్ గా కూడా వ్యవహరిస్తున్నారు. ఆదర్శ మ్యాట్రిమోనిని గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో నమోదు చేయడానికి కృషి చేస్తున్నారు.



పేదలకు సామూహిక వివాహాలు 6 నెలలకొకసారి దాతల సౌజన్యంతో జరిపించడానికి కూడ కృషి చేస్తున్నారు. మరిన్ని వివరాలకు 9989951626, 7032298989 వాట్సాప్ నెంబర్లలో "ఆదర్శ మ్యాట్రిమోనిని' సంప్రదించవచ్చు.

# శక్తి వందన్ అభ్యన్ కార్యక్రమం...







కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) శక్తి వందన్ అభ్యన్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని కోరుట్ల మండలం యూసఫ్ నగర్ గ్రామంలో స్థానిక మహిళలతో కలిసి నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ భోగ శ్రావణి ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఉజ్వల గ్యాస్ కనెక్షన్ కిసాన్ సమ్మర్ యోజన ఆయుష్మాన్ భారత్ వంటి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా అనేక మంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారు స్వీట్ వెండర్స్ లోన్స్ ముద్ర లోన్స్ పీఎంఈజిపి వంటి లోన్స్ ద్వారా లబ్ధి పొందుతున్నారు నిజామాబాద్ కి పసుపు బోర్డు తీసుకువచ్చి పసుపు రైతుల కష్టాలను తీర్చిన ఘనత భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ దేనన్నారు అదేవిధంగా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు భారతీయ జెండా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ నీ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు కోరుట్ల మండల బిజెపి అధ్యక్షులు పంచరి విజయ్ యూసుఫ్ నగర్ సర్పంచ్ గుగ్గిళ్ళ తుకారాం గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు అంబల్ల సుదర్శన్ భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షులు వెంకటరెడ్డి రాజు జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మల్లారెడ్డి కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు ఏలేటి రాజు పేస్ డైరెక్టర్ ఎలేటి లింగారెడ్డి బూత్ అధ్యక్షులు భూమానందం సుధాకర్ మహిళలు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మాడుగుల మండలం పకీర తండాగ్రామ పంచాయితీ బాలు తండాలో శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం ,ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి): మాడుగుల మండలం పకీరతండా గ్రామపంచాయితీ బాలు తండాలో శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వామి దర్శనం చేసుకొని ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.దేవాలయ అభివృద్ధి తన వంతు సహకారం అందిస్తాననిస్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,స్వామి దీవెనలను అందరిపై ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు జైరామ్ తండాలోకూడా పర్యటించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తండావాసుల కోరిక మేరకు గతంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ని( నీటి శుద్ధి కేంద్రం) పరిశీలించి,దీనితోపాటు తండా అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలకైన ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.ఈ సందర్భంగా తండా వాసుల త్రాగునీటి సమస్యను తీర్చినసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోజైరాం తండావాసులు మాజి సర్పంచ్ వద్యావత్ రూపదేవిలాల్,ధావు, చంద్రు,లక్ష్మణ్,అమర్ నాయక్,అమర్ సింగ్,రాందాస్,లాలు,దెవిలాల్,చందర్లాల్,రఘు రాం,రాజు మరియు బాలు తండావాసులురామావత్ వాళ్య నాయక్ పూజారి,రాంజీ,రవి, లాల్కు,సంతోష్,రాజు,కిషన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం తథ్యం

మల్కాజ్‌గిరి,,ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం తథ్యమని, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డికి సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్ బోస్ అన్నారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో. శనివారం ఏర్పాటు చేసిన సమావేశం ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో నిర్వహించడం జరిగింది.


# సినిమా

## నితిన్ సినిమాలో పవర్ స్టార్?



మెగా బ్యాగ్రౌండ్ తో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి స్టార్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన క్రేజ్ సంపాదించుకున్నాడు పవన్ కళ్యాణ్. హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలు నటిస్తూ బిజీగా గడుపుతున్నాడు.పదేళ్లపాటు వరుసగా ఒక్క హిట్ లేకపోయినా.. ఇప్పటికీ అదే క్రేజ్‌తో దూసుకుపోతున్నాడు పవన్ కళ్యాణ్. ఈయన లాంటి స్టార్ హీరో.. ఫ్యాన్ ఫాలోయింగ్ ఇప్పటివరకు టాలీవుడ్ లో మరే హీరోకి లేదనడంలో అతిశయోక్తి లేదు. ఇదిలా ఉంటే తాజాగా పవన్ కళ్యాణ్‌ను చాలామంది తమ సినిమాల ప్రమోషన్స్ కోసం వాడుకొని స్టార్ హీరోలుగా ఎదిగిన తర్వాత పవన్ కళ్యాణ్ పేరు ఎత్తడమే మానేశారు.అయితే నితిన్ మాత్రం పవన్ కళ్యాణ్‌కు ఎప్పటికీ ఫ్యాన్ అంటూ చెబుతూ ఉంటాడు. అందుకే నితిన్ సినిమాలను కూడా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఎంతో అభిమానిస్తూ ఉంటారు. ఇక పవన్ కళ్యాణ్ పై ఉన్న అభిమానం కారణంగానే నితిన్ ఈ రేంజ్ లో ఉన్నాడు అనడంలో అతిశయోక్తి లేదు. లేదంటే ఆయన సినిమాలను ఎవరు కనీసం చూడని కూడా చూడరు అంటూ ఒప్పటికే న్యూస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. పవన్ కళ్యాణ్ అభిమానులు కూడా కామెంట్ల రూపంలో వ్యక్తం చేస్తారు. ఇదిలా ఉంటే పవన్ రూట్‌లోనే తమ్ముడు టైటిల్‌తో ఓ సినిమా నటిస్తూన్నాడు. ఈ మూవీతో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు నితిన్. పవన్ కళ్యాణ్ టైటిల్ కాపీ చేయడమే కాదు.. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ కూడా చిన్న గెస్ట్ రోల్ లో కనిపించనున్నాడు అంటూ వార్తలు వైరల్ అవుతున్నాయి. అది ఏ క్యారెక్టర్ అనేది ఇంకా రివీల్ చేయలేదు కానీ.. పవన్ కళ్యాణ్ మాత్రం కీలక పాత్రలో నటిస్తున్నాడు అని టాక్.

## సస్పెన్స్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో 'టెనెంట్' ట్రైలర్



కమెడియన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సత్యం రాజేశ్..ఇప్పుడు హీరోగా దూసుకెళ్తున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన మా ఊరి పొలిమేర సీక్వెల్స్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. తాజాగా ఆయన హీరోగా నటించిన 'టెనెంట్' మూవీ కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ట్రైలర్‌ను మేకర్ విడుదల చేశారు. వై.యుగంధర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మహాతేజ క్రియేషన్స్ బ్యానర్ పై మోగుళ్ళ చంద్రశేఖర్ రెడ్డి నిర్మిస్తున్నారు. రవీందర్ రెడ్డి .ఎన్ సహా నిర్మాత. తాజాగా విడుదలైన ఈ చిత్రం ట్రైలర్ కు అద్భుతమైన స్పందన వస్తుంది. ప్రస్తుత కాలంలో మహిళలు ఎంత అప్రమంతంగా ఉండాలో తెలియజేసేలా చాలా విలువైన కంటెంట్ తో పాటు ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సమ్మర్ స్పెషల్ గా ఏప్రిల్ 19న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. మేఘా చౌదరి, చందన పయావుల, భరత్ కాంత్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సాహిత్య సాగర్ సంగీతం అందిస్తున్నారు.

## అంతా డబ్బు, ఫేమ్ కోసమే



సినీ సెలబ్రిటీలకు సోషల్ మీడియాలో ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ క్రమంలోనే ఇక హీరో హీరోయిన్లకు సంబంధించి ఏదో ఒక విషయం ఇంటర్నెట్లో ఎప్పుడు వైరల్ గా మారిపోతు ఉంటుంది. ఇక ఎవరైనా సెలబ్రిటీ ఏదైనా విషయం పై కామెంట్ చేశారు అంటే చాలు.. అది ఇంటర్నెట్లో వైరల్ గా మారిపోతూ అందరీ దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది అన్న విషయం తెలిసిందే. అయితే ఇటీవలే బాలీవుడ్లో స్టార్ హీరోయిన్గా కొనసాగుతున్న నోరా ఫతేహి చేసిన కామెంట్స్ సంచలనంగా మారిపోయాయి. బాలీవుడ్ లో ఇటీవల కాలంలో జరుగుతున్న లవ్ మ్యారేజ్‌లు, అరేంజ్డ్ మ్యారేజ్‌ల గురించి సంచలన వ్యాఖ్యలు చేసింది ఈ హీరోయిన్. ఎన్నో ఏళ్ల పాటు ప్రేమలో మునిగితేలిన సెలబ్రిటీ జంటలు చివరికి పెళ్లితో ఒకటవుతున్నాయ్. ఈ పెళ్లిలను ఉద్దేశిస్తూ నోరా ఫతేహి కామెంట్స్ చేసింది. కేవలం డబ్బు ఫేమ్ కోసమే ఇలా పెళ్లిళ్లు చేసుకుంటున్నారు అంటూ షాకింగ్ విషయాలను బయటపెట్టింది. దీంతో ప్రస్తుతం బాలీవుడ్హీరోయిన్నోరా ఫతేహి చేసిన కామెంట్స్ కాస్త అందరిని అవాక్కయ్యేలా చేస్తూ ఉన్నాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ బాలీవుడ్హీరోయిన్ ఇలాంటి వ్యాఖ్యలు చేసింది. బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో చాలామంది డబ్బు ఫేమ్ కోసమే పెళ్లిళ్లు చేసుకుంటున్నారు అంటూ కామెంట్ చేసింది. ఏకంగా ప్రేమించినట్లు నటించి డబ్బు పేరు కోసం వారు ఎంతగానో తాపత్రయపడుతున్నారు. చివరికి దీని కోసమే ఏళ్ల తరబడి వారితోనే జీవిస్తూ ఇక జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. వారి కెరియర్ ఎక్కడికి వెళ్తుందో తెలియదు. చివరికి వ్యక్తిగత జీవితాన్ని నాశనం చేసుకొని డిప్రెషన్ లోనే బ్రతికేస్తున్నారు. వారు ఎందుకు ఇలా చేస్తున్నారో నాకైతే అర్థం కావట్లేదు అంటూ హీరోయిన్నోరా ఫతేహి చేసిన కామెంట్స్ వైరల్‌గా మారిపోయాయి.

## కోట్లు విలువ చేసే ఇంట్లోకి బుట్టబొమ్మ



పూజా హెగ్డే.. ఒకప్పుడు తెలుగులో స్టార్ హీరోయిన్ గా వరస సినిమాలు చేసింది. కానీ వరస ఫ్లాపుల దెబ్బకు పూర్తిగా ఈమెకు ఇక్కడ పూర్తిగా ఛాన్సులు తగ్గిపోయాయి. ప్రస్తుతం హిందీలో ఒకటి రెండు చిత్రాల్లో నటిస్తోంది. ప్రస్తుతం ఫామ్ లో లేనప్పటికీ కోట్లు ఖరీదు చేసే బంగ్లాలోకి మారనున్నట్లు తెలుస్తోంది. మోడల్ గా కెరీర్ ప్రారంభించిన పూజాహెగ్డే.. తమిళ సినిమాతో ఇండస్ట్రీలోకి వచ్చింది. 'ముకుంద' అనే మూవీతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'డీజే', 'అరవింద సమేత', 'అల వైకుంఠపురములో' తదితర చిత్రాలతో బ్లాక్ బస్టర్స్ కొట్టింది. స్టార్ హీరోయిన్ హోదా దక్కించుకుంది. తర్వాత వరస ఫ్లాప్స్ దెబ్బకు టాలీవుడ్ నుంచి సైడ్ అయిపోయింది. ప్రస్తుతం హిందీలో దేవా, శంకీ అనే చిత్రాలు చేస్తున్న పూజా.. ముంబయిలోని బాంద్రాలో దాదాపు రూ.45 కోట్లు విలువ చేసే మేన్షన్ లోకి మారనుందట. ఇది సముద్రం ఫేసింగ్ తో ఉండటంతో పాటు దాదాపు 4000 %చా.ట్% విస్తీరణం ఉంది. ఇంకా చాలా సదుపాయాలే ఉన్నాయట. అయితే పూజా హెగ్డే.. దీన్ని కొనేసిందా? అద్దె ప్రాతిపదికన తీసుకుందా అనేది తెలియాల్సి ఉంది.

## స్టార్ హీరోలు కష్టపడతారు



టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో ప్రస్తుతం ఇండస్ట్రీని షేక్ చేస్తున్న యంగ్ హీరోయిన్స్ లలో ఒకరు శ్రీలీల. తెలుగు సినీ ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని పేరు.పెళ్లి సందడి సినిమా ద్వారా హీరోయిన్గా ఇండస్ట్రీకి పరిచయమైనటువంటి ఈమె మొదటి సినిమాతోనే చాలామంది అభిమానులను సొంతం చేసుకున్నారు.ఇక ఈమె నటించిన ధమాకా సినిమా సూపర్ హిట్ కావడంతో తెలుగులో ఈమెకు భారీ స్థాయిలో అవకాశాలు వచ్చాయి. అయితే శ్రీలీల నటించిన అన్ని సినిమాలు పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయారు. ఇలా హిట్ ఫ్లాపుల తో సతమతమవుతున్నటువంటి ఈమె ప్రస్తుత మాత్రం సినిమా లకు కాస్త దూరంగా ఉన్నారు.ఈమె పవన్ కళ్యాణ్ హీరో గా నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా లో నటిస్తున్నారు. ఈ సినిమా తప్ప తన చేతిలో ఎలాంటి సినిమాలు లేవు అయితే ప్రస్తుతం పవన్ కళ్యాణ్ రాజకీయాల లో బిజీ గా ఉండటం వల్ల ఈ సినిమా షూటింగ్ కూడా వాయిదా పడటంతో ఈమె ప్రస్తుతం ఖాళీ గానే ఉన్నారు. ఇక షూటింగ్స్ ఏమీ లేకపోవడం తో పలు షాపింగ్ మాల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమా లలో కూడా పాల్గొని సందడి చేస్తున్నారు. ఇకపోతే ఇటీవల ఒక ఇంటర్వ్యూ సందర్భం గా ఈమె తెరి వెనుక స్టార్ హీరోలు పడే కష్టాల గురించి మాట్లాడితే చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. చాలామంది హీరోలు శ్రీలీల తో డాన్స్ చేయాలంటే చాలా కష్టమని తెలియ జేశారు. ఇక ఈ విషయం గురించి ఈమె మాట్లాడుతూ డ్యాన్స్ కంటే టాలీవుడ్ హీరోలు చేస్తున్న యాక్షన్ సీన్స్ చాలా కష్టమని చెప్పారు. మన కథనాయకులు సినిమాల కోసం, యాక్షన్ సీక్వెన్స్ కోసం పెద్ద ఎత్తున కష్టపడుతుంటారనీ తెర వెనుక హీరోల కష్టం గురించి ఈమె మొదటిసారి మాట్లాడుతూ చేసినటువంటి ఈ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

# బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం

-మొదటి పేజి తరువాయి

శనివారం(ఏప్రిల్ 13) చేవెళ్లలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని మాట్లాడారు. 'బీఆర్ఎస్ పుణ్యాన గెలిచిన వ్యక్తి రంజిత్‌రెడ్డి. ఏం తక్కువ చేశాం రంజిత్‌రెడ్డికి. ఆయనేమన్నా పొద్దు తిరుగుడు పువ్వా. అధికారం ఎటు ఉంటే అటు మారుతాడా. రంజిత్ రెడ్డి అధికారం కోసమా.. పైరవీల కోసమా ఎందుకు పోయాడు. ఆయనను ధీటైన దెబ్బ కొట్టాలి' అని చేవెళ్ల ప్రజలకు కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌పై ఓట్ల డబ్బాలతో యుద్ధం చేసి డిపాజిట్లు రాకుండా చేయాలన్నారు. 420 వాగ్ధానాలు చేసి అన్నీ మరిచిపోయారని మండిపడ్డారు. ఆడపిల్లలకు స్కూటీలు కొనిస్తామని చెప్పి రాష్ట్రంలో లూటీలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

దర్యాప్తు సంస్థలను పంపించి కేంద్ర ప్రభుత్వం బెదిరిస్తోంది... ఇదేనా రాజకీయమంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నిప్పులు చెరిగారు. అయితే మోదీ లేదంటే ఈడీ అన్నట్లుగా బీజేపీ తీరు ఉందన్నారు. శనివారం చేవెళ్ల బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల లోక్ సభ సీటు నుంచి బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి పోటీ చేసిన వారు గతంలో మన పార్టీలోనే గెలిచారన్నారు. వారెవరో తెలియని సమయంలో మనం గెలిపించామన్నారు. వారు పార్టీ ఎందుకు మారారో చెప్పాలని నిలదీశారు. అధికారం, పదవి... దేని కోసం బీఆర్ఎస్‌ను వదిలి పెట్టారో చెప్పాలన్నారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత హైదరాబాద్‌ను ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. బీజేపీ పాలనలో ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగలేదని విమర్శించారు. బీజేపీ పదేళ్ల కాలంలో తెలంగాణకు ఒక్క నవోదయ పాఠశాల రాలేదని, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రాలేదని మండిపడ్డారు. ఒక్క కాలేజీ ఇవ్వని బీజేపీకి మనం ఎందుకు ఓటు వేయాలి? అని నిలదీశారు. పెట్రోల్, డీజిల్ సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. తెలంగాణలో మోటార్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని మోదీ తన మెడపై కత్తి పెట్టినా మనం తగ్గలేదన్నారు. ఇప్పుడు మీటర్లు రావొద్దంటే బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.

గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను హామీలపై నిలదీయాలని సూచించారు. అన్ని లోక్ సభ స్థానాల్లో



బీఆర్ఎస్ గెలవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. నాలుగు నెలలు అయినా రైతుబీమా, రైతుబంధు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఆడపిల్లలకు స్కూటీలు కొనిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు లూటీలు మొదలు పెట్టిందని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ అన్ని పంటలను కొనుగోలు చేస్తామని చెప్పిందని... కానీ కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. పంటకు బోనస్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రలోభాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అంబేద్కర్ ముందుచూపు కారణంగానే తెలంగాణ సాకారమైందని కేసీఆర్ అన్నారు. రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3 వల్ల తెలంగాణ వచ్చిందన్నారు. అందుకే రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకున్నామని గుర్తు చేశారు.

**బీజేపీపై ఫైర్..**

బీజేపీపై కేసీఆర్ ఫైర్ అయ్యారు. 'అయితే మోడీ.. లేదా ఈడీతో బీజేపీ రాజకీయాలు చేస్తోంది. గుడ్డిగా ఓట్లు వేస్తే ఇబ్బందులు వస్తాయి. గత పదేళ్ళలో కేంద్రం 157 మెడికల్ కాలేజీలు ఇచ్చింది. తెలంగాణకు ఒక్కటి ఇయ్యలేదు. 150 ఉత్తరాలు రాసినా ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు. ఒక్క నవోదయ స్కూల్ ఇవ్వలేదు. కరెంట్ మోటార్లకు మీటర్లు పెట్టాలని బీజేపీ ప్రభుత్వం ఒత్తిడి చేసినా నేను పెట్టలేదు. ఈ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేస్తే వ్యవసాయ మోటర్లకు మీటర్లు వస్తాయి. ధాన్యం కొనుగోలు చేయాలని ఢిల్లీలో ధర్నా చేశాం. నూకలు తినమని ఓ బీజేపీ కేంద్ర మంత్రి చెప్పారు. బీజేపీకి ఓటు వేసి నూకలు తిందామా ? కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఇయ్యలేదు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఇవ్వలేదు. మతం ఉచ్చులో పడి మోసపోవద్దు' అని కేసీఆర్ కోరారు.

కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి బీసీల ఐక్యత చాటాలి


'కాంగ్రెస్ పార్టీకి సురుకు పెడితేనే పనులవుతాయి. ధాన్యం కల్లాల వద్ద, ఓట్ల డబ్బాలతో రెండు రకాలుగా యుద్ధం చేయాలి. కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి బీసీల ఐక్యత చాటాలి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై వెంట పడి వేటాడుతాం. చేవెళ్ల సభకు వచ్చిన జనాన్ని చూస్తే కాసాని గెలుపు ఖాయమైపోయింది' అని కేసీఆర్ అన్నారు.

# హైదరాబాద్ సీటుపై కాంగ్రెస్ నిర్ణయం అదేనా.. ?

తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు నాలుగో విడతలో పోలింగ్ జరగనుంది. ఈనెల 18వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. ఈ క్రమంలో తెలంగాణలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న నియోజకవర్గం హైదరాబాద్. ఇప్పటికే బీజేపీ బీఆర్ఎస్ తమ అభ్యర్థులను ప్రకటించగా.. ఎంఐఎం నుంచి సిట్టింగ్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ పోటీ చేయనున్నారు. కాంగ్రెస్ ఇంకా తన అభ్యర్థిని ప్రకటించలేదు. 2004 నుంచి ప్రతి ఎన్నికల్లో వరుసగా నాలుగు సార్లు గెలుస్తూ వస్తున్న ఎంఐఎం నేత అసదుద్దీన్ ఓవైసీ ఐదోసారి ఇక్కడి నుంచి గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు. ఓల్డ్ సిటీలో నియోజకవర్గాలన్నీ హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తాయి. దీంతో ముస్లిం సామాజిక వర్గం ఓట్లు అధికంగా ఉండటంతో.. ఓవైసీకి ఇక్కడ సునాయసంగా గెలుస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఎంఐఎంకు పరోక్షంగా మద్దతు తెలుపుతారు. దీంతో తెలంగాణలో 16 నియోజకవర్గాల్లోనే ఇతర పార్టీలు పోటీ పడతాయి. అభ్యర్థిని పెట్టలేదన్నట్లు.. మైనార్టీయేతర వ్యక్తిని ఇక్కడి నుంచి బరిలోకి దించడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో హైదరాబాద్ లోక్‌సభ స్థానంలో 1989 నుంచి ఎంఐఎం విజయం సాధిస్తూ వస్తోంది. ఈసారి బీజేపీ కట్టర్ హిందూగా పేరొందిన మాధవీలతను పోటీగా దింపడంతో ఓ మతానికి చెందిన ఓట్లను పూర్తిస్థాయిలో పొందే వీలుంటుందనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇతర పార్టీల నుంచి ఎవరినైనా ముస్లిం అభ్యర్థిని పోటీకి దింపితే ఓట్లు చీలి తన గెలుపు కష్టం అవుతుందనే ఆలోచనలో ఓవైసీ ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి బలహీనమైన అభ్యర్థులను బరిలో దింపాలని ఓవైసీ కోరినట్లు తెలుస్తోంది.

**అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యర్థులుగా**

వాస్తవానికి ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్, ఎంఐఎం ఎన్నికల్లో ప్రత్యర్థులుగా కొట్లాడాయి. బీఆర్ఎస్‌కు ఓవైసీ పరోక్ష మద్దతు తెలిపారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడం, మెజార్టీ కంటే నాలుగు సీట్లు మాత్రమే ఎక్కువగా ఉండటంతో.. ఎంఐఎం మద్దతు ఉంటే ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందనే ఆలోచనలో కాంగ్రెస్ ఎంఐఎంకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించిందన్న చర్చ జరుగుతోంది. మరోవైపు కొనేళ్లుగా అధికారంలో ఉన్న పార్టీకి దగ్గరగా ఉంటూ వస్తున్న ఓవైసీ.. కాంగ్రెస్‌కు ఈ మధ్య కాలంలో దగ్గరైనట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో మొదట బలమైన అభ్యర్థిని నిలబెడదామని భావించిన కాంగ్రెస్.. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఇక్కడ ఎంఐఎంకు పరోక్ష



మద్దతు తెలిపాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో బలహీనమైన అభ్యర్థిని ఇక్కడి నుంచి బరిలో దింపుతారనే ప్రచారం జరుగుతోంది.

**బీజేపీ నుంచి..**

ఈలోక్‌సభ ఎన్నికల్లో ఒవైసీ కోటను బద్దలు కొట్టేందుకు బీజేపీ తనవంతు ప్రయత్నాలు చేస్తోంది. మొదటి లిస్ట్‌లోనే హైదరాబాద్ అభ్యర్థిని ప్రకటించడంతో పాటు.. ప్రచారాన్ని ముందుగానే ప్రారంభించింది. దీంతో ఓవర్గం ఓట్లను టార్గెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డిని ఆర్ఎస్ఎస్ ఏజెంట్‌గా పిలిచే అసదుద్దీన్ ఓవైసీ స్వరంలో ప్రస్తుతం కొంత మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. హైదరాబాద్ లోక్‌సభ సీటు విషయంలో కాంగ్రెస్, ఓవైసీ మధ్య కెమిస్ట్రీ వర్కౌట్ అయిందనే ప్రచారం జరుగుతోంది. దీనికి సంబంధించి ఇటీవల కాలంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఒవైసీల మధ్య సత్సంబంధాలు ఉన్నాయని తెలిపే వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇఫ్తార్ విందు సందర్భంగా ఓవైసీపై రేవంత్ ప్రసంశలు కురిపించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు పూర్తై 5 నెలలు పూర్తి కాకుండానే.. కాంగ్రెస్, ఎంఐఎం మధ్య స్నేహం బలపడటానికి హైదరాబాద్ సీటు కారణమనే చర్చ నడుస్తోంది. హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి ఐదవసారి తన విజయం ఖాయమని ఓవైసీ భావించారు, కానీ బిజెపి మాధవి లతను రంగంలోకి దించడంతో ఓవైసీ గెలుపు కోసం కష్టపడాల్సిన పరిస్థితి వచ్చింది. బీజేపీ అభ్యర్థి ప్రకటన తర్వాత కాంగ్రెస్, ఒవైసీల వ్యూహం మారినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థులుగా ప్రముఖ డెయిరీ వ్యాపారి అలీ మస్కాడి, ఫిరోజ్ ఖాన్ పేర్లు తొలుత వినిపించాయి. ఆ తర్వాత టెన్నిస్ క్రీడాకారిణి సానియా మీర్జా పేరు వినిపించింది. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్ బలహీనమైన అభ్యర్థిని బరిలోకి దించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

**కాంగ్రెస్ వ్యూహం..**

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బలమైన ముస్లిం అభ్యర్థిని నిలబెడితే ముస్లిం ఓట్లు కాంగ్రెస్ , ఎంఐఎం మధ్య చీలిపోయి బీజేపీకి లాభం జరిగే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో.. బీజేపీని నిలువరించేందుకు కాంగ్రెస్ ఓవైసీకి పరోక్ష మద్దతు తెలిపాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరోవైపు ముస్లిమేతర వ్యక్తిని బరిలోకి దించినా ఓవైసీతో ఒప్పందం చేసుకున్నారనే ప్రచారం జరుగుతుంది. బీజేపీ ఈ ప్రచారాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌కు కొంత నష్టం చేకూరే అవకాశం ఉంటుందనే ప్రచారం ఉంది. అందుకే ముస్లిం వర్గానికి చెందిన ఓ బలహీనమైన అభ్యర్థిని పోటీలో పెట్టాలనే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి రెండు, మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# 14 సీట్లే లక్ష్యంగా రేవంత్ వ్యూహాలు

హైదరాబాద్ : లోక్ సభ ఎన్నికలే లక్ష్యంగా దూకుడు పెంచారు సీఎం రేవంత్ రెడ్డి. 14 ఎంపీ సీట్లు గెలవాలని టార్గెట్ గా పెట్టుకున్న ఆయన.. అధిష్టానం ఆశీస్సులు కావాలని కోరుతున్నారట. ఇంతకీ సీఎం రేవంత్ ఏ అంశాలను అధిష్టానం ముందు పెట్టారు. పార్టీ అధిష్టానం నుంచి సీఎం రేవంత్ ఎలాంటి సహకారం కోరుతున్నారు? పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి.. మెజార్టీ సీట్లు గెలుచుకోవాలని పట్టుదలతో ఉన్నారు. అభ్యర్థుల ఎంపిక.. ప్రచారం వ్యూహం అంత బానే ఉన్నా.. సర్వే రిపోర్టులు మాత్రం కాస్త తేడా కొడుతున్నట్లు తెలుస్తోంది. అభ్యర్థుల ఎంపికలో క్యాస్ట్ ఈక్వేషన్‌పై పార్టీ నేతల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోంది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి అలర్ట్ అయ్యారు. పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. 14 ఎంపీ సీట్లు సాధించాలంటే.. ఇంకా ప్రకటించబోయే మూడు స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపై జాగ్రత్తగా వ్యవహరించాలంటున్నారు రేవంత్. హస్తిన పర్యటనలో అధిష్టానం దగ్గర కొన్ని అంశాలు ప్రస్తావించిన ఆయన.. సోషల్ ఇంజనీరింగ్ అంశాలు పార్టీని ఇబ్బంది పెడుతున్నాయని వివరించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ప్రకటించిన 14 సీట్లలో బీసీలకు కేవలం మూడు సీట్లు మాత్రమే కేటాయించడం, ఎస్సీ రిజర్వుడు సీట్లలో తెలంగాణలో అత్యధిక పాపులేషన్ ఉన్న మాదిగలకు సీట్లు దక్కకపోవడంపై ఆయా వర్గాలు అసంతృప్తిగా ఉన్నాయి.

మూడు ఎస్సీ రిజర్వ్ సీట్లలో రెండు మాల సామాజిక వర్గానికి, మరొకటి మాదిగ ఉపకులానికి దక్కడంతో.. సొంత పార్టీ నేతలు మోత్కుపల్లి నర్సింహులు పిడమర్తి రవి వంటి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ అయితే మాదిగలకు కాంగ్రెస్ వ్యతిరేకం అంటూ తూర్పారబట్టారు. ఇక తక్కువ సీట్లు ఇచ్చారంటూ బీసీ నేతలు గుర్రుగా ఉన్నారు. పార్టీ సీనియర్ నేత వీహెచ్ తనకు ఖమ్మం నుంచి అవకాశం కల్పించాలని గట్టి పట్టు పడుతున్నారు. పార్లమెంటు సీట్ల కేటాయింపులో సోషల్ ఇంజనీరింగ్ అంశం చర్చనీయాంశంగా మారుతుండడంతో.. పెండింగ్ లో ఉన్న మూడు సీట్ల విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు రేవంత్. హైదరాబాద్ మినహా పెండింగ్ లో ఉన్న కరీంనగర్, ఖమ్మం సీట్లలో బీసీ అవకాశాన్ని పరిశీలించాలని కోరారట. ఇప్పటికే పార్టీ కూడా బీసీ కులగణన చేసి ఆ వర్గాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో.. రాజకీయంగా తగిన సీట్లు కేటాయించాలని సూచించినట్లు తెలుస్తోంది. పరిస్థితి చేయి దాటితే.. టార్గెట్ రీచ్ కాలేమంటూ అధిష్టానానికి వివరించారట రేవంత్.

## బక్రీద్‌కు 'తోఫా'!

-మొదటి పేజి తరువాయి



వెళ్లింది. కానీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో అనుమతిని నిరాకరిస్తున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం అండర్ సెక్రటరీ సంజయ్‌కుమార్ గత నెల 30నే తెలంగాణ ఎన్నికల ప్రధానాధి కారికి లిఖిత పూర్వకంగా స్పష్టం చేశారు. దీంతో రంజాన్ తోఫా పంపిణీతోపాటు జిల్లా కేంద్రాల్లో ఇఫ్తార్ పార్టీల నిర్వహణను ప్రభుత్వం నిలిపివేసింది. ఈ నేపథ్యంలో ఆ తోఫాను ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత బక్రీద్ సందర్భంగా ఇచ్చే యోచనలో సీఎం రేవంత్ ఉన్నట్టు ప్రభుత్వ వర్గాలంటున్నాయి.

## కాయ్ రాజా కాయ్..



-మొదటి పేజి తరువాయి

అరెస్టు చేశారు. బీఎస్ఎఫ్ఎల్ 666 బెట్టింగ్ యాప్ ద్వారా బెట్టింగ్ కు పాల్పడుతున్నట్లు గుర్తించారు. గచ్చిబౌలిలోని సిల్వర్ కీ ఓయో హెూటల్ వేదికగా బెట్టింగ్ కు తెరలేపారు. పలువురిని అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద నుంచి రూ.1.84 లక్షలు నగదు, ఐదు స్మార్ట్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాల కోసం సమగ్ర విచారణ చేస్తున్నారు. బెట్టింగ్ భూతం అనేక దారుణాలకు ఉసిగొల్పుతుంది. అందుకే బెట్టింగ్ కు దూరంగా ఉండాలి. కాలక్షేపానికి మ్యాచ్ లు చూడటం మంచిదే. కానీ బెట్టింగ్ మోజులో పడి ఆట చూస్తూ ఆర్థికంగా కుదేలవడం మంచి పద్ధతి కాదని నిపుణులు చెబుతున్నారు. పిల్లలపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని, వారు ఏం చేస్తున్నారో ఓ కంట కనిపెట్టాలని సూచిస్తున్నారు. బెట్టింగ్ చేస్తున్నట్లు అనిపిస్తే సున్నితంగా మందలించాలి. పరిస్థితి చేయి జారిపోతున్నట్లు అనిపిస్తే మానసిక వైద్యులను సంప్రదించాలి. వారితో కౌన్సెలింగ్ ఇప్పించాలి.


## ఓడిపోతామన్న భయంతోనే బీజేపీ కుట్ర



-మొదటి పేజి తరువాయి

కచ్చితంగా శిక్షించాల్సిందే. కానీ ఇప్పుడు దేశంలో ఏం జరుగుతోందో 140 కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు... ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రులను అరెస్ట్ చేయడం వంటి పరిణామాలు దేశానికి వన్నె తెస్తాయా? అసలు, ఈ కేసులో కేజ్రీవాల్ పై ఉన్న ఆరోపణలు ఏంటి? అతడి పార్టీ గోవా, పంజాబ్ ఎన్నికల్లో ఖర్చు చేసేందుకు ఓ మద్యం వ్యాపారి నుంచి రూ.100 కోట్లు తీసుకున్నది అనే కదా! కానీ అదే మద్యం వ్యాపారి ఎన్నికల బాండ్ల రూపంలో బీజేపీకి రూ.400 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు ఇచ్చాడు! బీజేపీ వైట్ మనీ తీసుకుంది, వాళ్లు బ్లాక్ మనీ తీసుకున్నారు... అందులో ఏముంది తేడా? ఎలక్టోరల్ బాండ్ల విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో, ఏ పార్టీకి ఎవరు ఎంత ఇస్తున్నారనేది ప్రజలకు అన్నీ తెలుస్తున్నాయి. దేశవ్యాప్తంగా రూ.22,500 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లు రూపేణా కొనుగోలు చేస్తే... అందులో గత నాలుగేళ్లలో బీజేపీకి వెళ్లింది రూ.6,780 కోట్లు. ఇటీవల రామమందిరం పూర్తవగానే, బీజేపీ గతంలో లేని విధంగా మరో విధంగా మాట్లాడడం మొదలుపెట్టింది. అవినీతికి పాల్పడే వారిని వదిలిపెట్టబోమని, కచ్చితంగా జైలుకు పంపుతామని మోదీ బాహాటంగా మాట్లాడుతున్నారు" అంటూ రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# ఏటూర్ నాగారం వడ్డీ వ్యాపారులపై పోలీసులు దాడి



ములుగు, ఏప్రిల్ 13 వు దయం. ప్రతినిధి : మహేష్ గీతే ఐపీఎస్ ఏఎస్పి ఏటూరునాగారం ఆధ్వర్యంలో ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్, కానిస్టేబుల్స్ సుధాకర్, గోపి, సదానందం, నాగలక్ష్మి, మరియు సుమలత, సిబ్బందితో కలిసి ఏటూర్ నాగారం గ్రామానికి చెందిన భూక్య సునీత వైఫ్ ఆఫ్ కిరణ్ కుమార్ అదుపులోకి తీసుకున్నారు సునీత ప్రజలకు అక్రమ వడ్డీకి డబ్బులు ఇస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తూ వడ్డీ వ్యాపారం చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సునిత ఇంటికి సెర్చ్ వారెంట్ తో మరియు ఇద్దరు పెద్దమనుషుల సమక్షంలో సునీత ఇంటికి వెళ్లి సోద చేయగా ఆమె ఇంట్లో ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు, చెక్కులు, భూమి పత్రాలు, మరియు 4,57,410 రూపాయల నగదు లభించినవి సునీత ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ వడ్డీలకు డబ్బులు ఇస్తూ ప్రజల వద్ద అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.